

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 24, మే, 2023 16 పేజీలు


## పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



16లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

2 లో..



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై..

# దృష్టి



- విద్యార్థులకు ఉచితంగా నోట్, వర్క్‌బుక్స్
- బ్రేక్‌ఫాస్ట్‌గా రాగిజావ
- 9వ తరగతిలో ఆంగ్ల మాధ్యమం
- 2023-24 విద్యా సంవత్సరం నుండి ప్రారంభం

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు, విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. 2022-23 విద్యా సంవత్సరంలో పలు కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది.








## నందనంలో విషాదం

### వేప కొమ్మ పడి చిన్నారి మృతి



ఐనవోలు ప్రభాతవార్త మే 23:

వేసవి కాలం కావడంతో ఇంట్లో వేడి వస్తుందని భావించి బయట వేప చెట్టుకింద నిద్రిస్తున్న సమయంలో వేప కొమ్మ విరిగి చిన్నారి తలపై పడి హఠాత్తుగా మృతి చెందిన సంఘటన మండలంలోని నందనం గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది.

16లో..

## ఆయిల్ ఫాం సాగు రైతులకు ఎంతో లాభదాయకం

రాబడి గురించి రైతులకు వివరించాలి... ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



## ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివ లింగయ్య



16 లో..

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ : ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. జిల్లాలో అందుతున్న వైద్యసేవలపై జిల్లా కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై దృష్టి

(మొదటి పేజీ తరువాయి..)

చదవడం, రాయడంలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు కృషి చేసింది. రెండు జతల యూనిఫామ్‌ను పంపిణీ చేసింది. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి స్నాక్స్ అందజేసింది. మన ఊరు - మన బడి పథకాన్ని ప్రవేశపెట్టి మొదటి విడతలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించింది. పాఠశాలలను అభివృద్ధి పరిచే దిశగా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో 2023-24 విద్యా సంవత్సరంలో కూడా మరికొన్ని పథకాలు ప్రవేశపెట్టి పేద విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రభుత ్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం ఫలితంగా పలు పాఠశాలలను మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభుత్వ పాఠశాలల పట్ల ఒక వైపు విద్యార్థులకు మరో వైపు తల్లిదండ్రులు నమ్మకం కోల్పోతున్నారు. దీంతో వచ్చే విద్యా సంవత్సరంలో మరెన్నో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుంది. ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ విద్యా స ంవత్సరం ప్రారంభం కాగానే జూన్‌లో పంపిణీ చేయనున్నారు. జూన్ 1 నుండి 9 వరకు బడిబాట నిర్వహించనున్న నేపథ్యంలో బడిబాటలోనే నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేయనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. గతంలో నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ విద్యార్థులే స్వంతంగా కొనుగోలు చేసుకునే వారు. దీంతో పేద విద్యార్థులకు భారమైంది. నోట్‌బుక్స్ ధరలు పెరగడంతో పేద విద్యార్థులు కొనుగోలు చేసుకోలేని పరిస్థితి. పేద విద్యార్థుల ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకుంది. 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు వర్క్‌బుక్స్, 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు నోట్‌బుక్స్ ఉచితంగా అందజేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు పాఠ్యపుస్తకాలను ముద్రించి సిద్ధంగా ఉంచారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో పాఠ్య పుస్తకాలు అందజేయనున్నారు. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి వారి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేస్తారు. అంతే కాకుండా వచ్చే విద్యా సంవత్సరంలో సర్కారు బడుల్లో విద్యార్థులకు పోషకాహారాన్ని అందించేందుకు గాను రాగి జావను బ్రేక్‌ఫాస్ట్‌గా ఇవ్వనున్నారు. సంవత్సరంలో 110 రోజులు రాగిజావను అందిస్తారు. అంటే వారంలో మూడు రోజుల పాటు ఈ జావను ప ంపిణీ చేయనున్నారు. ఇందులో పీఎం పోషణ అభియాన్ ప్రాజెక్టు ఆమోదిత మండలి(పిఎబి) ఆమోదం కూడా తెలిపింది. కేంద్ర విద్యాశాఖ ఈ నెల 19న పిఎబి మినిట్స్ కూడా విడుదల చేసింది. నిధులు కేటాయించింది. ఇందుకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటాను వెచ్చించనున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు జరుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయడంతో పథకం సమర్ధవంతంగా కొనసాగుతుంది. అంతే కాకుండా పీఎంశ్రీ కింద జిల్లాలో 22 పాఠశాలలను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే.ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు, బలోపేతానికి ప్రభుత్వం ప్రతి ఏటా నూతన పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాయనడంలో అతిశయోక్తి లేదు.

# నందనంలో విషాదం

(మొదటి పేజీ తరువాయి..)

ఎస్సై గుగులోతు వెంకన్న, స్థానికులు తెలిపిన కథన ప్రకారం నందనం గ్రామానికి చెందిన కన్న సురేందర్ రజిత దంపతుల కుమార్తె కన్న శ్రీజ (9) వేసవికాలం కావడంతో ఇంట్లో వేడి వస్తుందని భావించిన తల్లిదండ్రులు ఇద్దరు పిల్లలతో సహా ఇంటి ముందు చల్లని గాలి కోసం వేప చెట్లు కింద నిద్రించారు. రాత్రి పదిన్నర గంటల సమయంలో ప్రమాదవశాత్తు వేవ కొమ్మ విరిగి పడుతున్న క్రమంలో గ మనించిన తల్లిదండ్రులు చిన్నారిని కాపాడే ప్రయత్నం చేస్తున్న క్రమంలో చిన్నారి తలపై వేపకొమ్మ పడి హఠాత్తుగా మృతి చెందింది. కళ్ళిముందే తమ గారాలపట్టి అనంత లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రులు కన్నీరు పర్యంతం అయ్యారు. మృతురాలి తల్తిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.





# “మా భూమి మాకివ్వండి లేదా బస్సులు నడపండి”

**కోట్ల విలువచేసే బస్టాండ్ స్థలాన్ని కబ్జాచేసిన ఆర్టీసి**
**అక్కరకురాని బస్టాండ్‌తో ప్రజల ఇక్కట్లు**
**మృతదేహాలకు నిలయంగా దమ్మపేట బస్టాండ్**



*దమ్మపేటరూరల్,మే 23 ప్రభాతవార్త :*

కోట్ల రూపాయల విలువ చేసే దమ్మపేట బస్టాండ్ నేడు అక్కరకురాని స్థితిలో దర్శనం ఇస్తుంది. ఆనాడు 1994 లో అప్పటి దమ్మపేట సర్పంచ్ స్వర్గీయ కక్కిరాల ధర్మలింగం చేసిన కృషి ఫలితానికి అర్థంలేకుండా పోయింది. పార్టీలకు అతీతంగా నాటి సత్తుపల్లి శాసనసభ్యులు జలగం ప్రసాదరావు తో 1994 లోనే దమ్మపేట ప్రయాణీకులకు అసౌకర్యం కలగకూడదనే నేపధ్యంలో ఇక్కడ బస్టాండ్ ను నిర్మించడం జరిగింది. అందుకు కావాలసిన 4ఎకరాల పట్టాభూమిని ధర్మలింగం వద్ద పంచాయితీ కార్యాలయంలో పనిచేసే మహ్మద్ లతీఫ్ నుండి ,ప్రజా సౌకర్యార్థం ఉచితంగా సేకరించారు. అట్టి స్థలంలో బస్టాండ్ నిర్మాణం చేపట్టారు. ఐతే ఇది ఉపయోగకరంగా లేదని చెప్పడానికి ఎవరూ ముందకురారు. ఎందుకంటే రాష్ట్రీయ రహదారి ఖమ్మం నుండి రాజమండ్రి వరకు వయా మందలపల్లి, అశ్వారావుపేట ద్వారా వెళ్ళే ప్రతి బస్సును ఆనాడు కొంతకాలం వరకు రెండుకిలోమీటర్ల దూరంలో ఉన్న దమ్మపేట బస్టాండ్ కు త్రిప్పిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు వివరిస్తున్నారు. కాల క్రమేణ ఎవరూ పట్టించుకోక పోవడం, అటు తర్వాత రాష్ట్ర రహదారి ప్రక్కనే బస్టాండ్ కావాలని మందలపల్లి గ్రామప్రజలు పట్టుబట్టడంతో అక్కడ కూడా నాటి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు హయాంలో నిర్మించడం వంటి పలుకార్యక్రమాలు జరిగాయి. ఇదంతా పాఠకులకు తెలిసినప్పటికీ ఇప్పుడెందుకు గుర్తు చేయాల్సి ఉందంటే.... ఇక్కడ భూములు రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి.



బస్టాండ్ ఆవరణం మొత్తం పిచ్చి మొక్కలతో , మందుబాబులతో ప్రతతి నిత్యం దర్శనం ఇస్తుంది. పైగా పట్టణానికి అతి చేరువలో ఉండటంతో కబ్జా దారులకన్ను ఈ స్థలం పై బడింది. కోటానుకోట్ల విలువచేసే ఈ బస్టాండ్ ఆవరణలో ఏ రాత్రికి రాత్రో పాకలు లేదా, ఆక్రమణలు జరిగాయో అనుకుంటే , ఆతర్వాత ప్రభుత్వం కానీ , అధికారులు గానీ ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితి ఉంది.

**కోట్ల విలువ చేసే స్థలం మాదే... మాకివ్వండి లేదంటే బస్సులు నడపండి :.“**

ఆనాడు దమ్మపేట ప్రజలు రెండుకిలోమీటర్ల దూరంలో ఉన్న మందలపల్లి క్రాస్‌రోడ్‌కు వెళ్ళి ప్రయాణం కోసం బస్సులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉంది. కాబట్టి స్థానిక గ్రామ పెద్దల కోరిక మేరకు , ప్రజా ఉపయోగార్థం కోట్ల విలువచేసే భూమిని మా తండ్రి లతీఫ్ ఆర్టీసికి ఉచితంగా ఇచ్చారు. ఈ స్థలం ద్వారా ఆర్టీసి సంస్థ ఆదాయం పొందుతుంది. షాపులకు అద్దెలకు ఇచ్చి ప్రతినెలా ఆర్థిక లబ్ది పొందుతుంది. సెల్‌ఫోన్ టవర్స్ నిర్మాణానికి లీజుకు ఇచ్చి కొంతవరకు లాభం పొందుతుంది. పట్టణానికి నడి సెంటర్లో ఉన్న ఈ స్థలం ద్వారా ఆర్థిక లాభాన్నిగడిస్తూ, ప్రజలకు అక్కరకు రాకుండా ఉంటే మేము ఉచితంగా భూమిని ఇచ్చిన ఫలితం ఏముంది. వస్తే బస్సులు బస్టాండ్‌కు రావాలి. లేదా ఇక్కడ బస్టాండ్ అవసరం లేదనుకుంటే మా స్థలాన్ని మాకు తిరిగి అప్పగించండి. లేనని పక్షంలో న్యాయబద్ధమైన రీతిలో ముందకు పోవాల్సి ఉంటుందని ” భూ యజమాని తన ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**మృతదేహాలకు నిలయం :**

గత నెల రోజులక్రితం బిక్షాటన చేసే ఓ అనాథ వృద్ధుడు ఇదే బస్టాండ్ లో కాలం చేయడంతో ఈ బస్టాండ్ ఆవరణ మృతదేహాలకు నిలయంగా మారిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. నిత్యం మందుబాబులతో రద్దీగా ఉండే ఈ బస్టాండ్ లో రోజుకో వివాదం తలెత్తుతుంది. బస్టాండ్ చుట్టూ పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో రాత్రి సమయంలో అశ్లీల కార్యకలాపాలకు అడ్డాగా మారింది. మందుబాబులు తాము తీసుకున్న మందుబాటిల్స్‌తో ఈ ప్రాంతమంతా భయానకంగా మారుతుంది. దీనిపై శ్రద్ధ లేనప్పుడు ఆర్టీసి అధికారులు పట్టించుకోనప్పుడు ఇళ్లు లేని నిరుపేదలు ఎందరో ఉన్నారు. వారు ఆక్రమించినట్లైతే తొలగించడం కష్టతరమైన పనేకదా అని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

**ప్రజలు ఆదరిస్తారు :**

పరిశుభ్రంగా చేసి, ప్రతినిత్యం బస్సులు వస్తున్నట్లైతే ప్రజాధరణ తప్పకుండా ఉంటుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఎందుకంటే మహిళలు, విద్యార్థులు, వృద్ధులు ఇలా అనేకమంది ప్రస్తుతానికి ఆటోలను ఆశ్రయిస్తున్నారు. బస్టాండ్ లోకి బస్సులు రావడం లేదని కార్లు, ద్విచక్రవాహనాలకు అలవాటుపడ్డారు. కొంతకాలం బస్సులు యధావిదిగా వస్తే ఆధరణ తప్పకుండా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. మండల కేంద్రానికి పెద్దగొల్లగూడెం, చిన్నగొల్లగూడెం, అప్పారావుపేట, మల్కారం, పట్వారిగూడెం, ఇలా అన్ని గ్రామాలనుండి ప్రజలు చేరుకునే అవకాశం ఉంది. అదీ గాక కొత్తగూడెం జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి పరిమితంగా బస్సుల సౌకర్యం ఉంది. ఇలా రాజమండ్రి నుండి భద్రాచలం వరకు డబుల్ రోడ్ పై బస్సులను అతి చక్కగా రూట్ వేస్తే చక్కని ఆదాయం వస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇక్కడినుండి ఉదయం ఆరుగంటలకే విజయవాడ ఎక్స్‌ప్రెస్, రాత్రి సమయంలో హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్,లు గతంలో ఉండేవి. చాలా రద్దీగా ఉండేవి.

ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, లేదా జడ్‌పిటిసి, సర్పంచ్, యంపిపి, వంటి ప్రజా ప్రతినిధులు గ్రామాభివృద్ధికోసం పాటుపడాలని, లేని పక్షంలో భూ దాతకు బస్టాండ్ భూమిని అప్పగించాలని స్థానిక ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

# పశువులను మేపేందుకు వెళ్లి మృత్యుఒడిలోకి



**చెన్నారావుపేట, మే 23, ప్రభాతవార్త**

పశువులను మేపేందుకు వెళ్లిన ఓ బాలుడు ప్రమాదవశాత్తు మృత్యుఒడిలోకి చేరిన విషాదకర సంఘటన మండలంలోని బోజర్వు గ్రామంలో మంగళవారం ఉదయం నెలకొంది. స్థానికులు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అప్పాజిపల్లి గ్రామానికి చెందిన కాసాని రజిత- మల్లేష్ దంపతుల కుమారుడు కాసాని రాజేష్ మండలంలోని బోజర్వు గ్రామంలోకి తన అమ్మమ్మ అయినటువంటి పావిరాల సుభద్ర వద్ద ఉంచారన్నారు. అమ్మమ్మ వద్దే ఉంటూ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నాల్గొ తరగతి చదువుతున్నాడన్నారు. కాగా సెలువులు కావడంతో రోజు మాదిరిగానే బాలుడు పశువులను మేపేందుకు గ్రామ సమీపంలోకి వెళ్లాడన్నారు. వెళుతున్న క్రమంలో సమీపంలోని బావి వద్ద ప్రమాదవశాత్తు జారి నీటిలో పడిపోయారన్నారు. అక్కడే ఉన్న మరోబాలిక సహాయం చేసేందుకు ప్రయత్నించినా బాలుడు నీటిలో మునిగిపోయాడన్నారు. వెంటనే సమీపకులు వచ్చి ప్రయత్నించిన ఆచూకి లభించలేదన్నారు. అనంతరం ఇచ్చిన సమాచారంతో ఎస్ఐ మహేందర్ ఘటన స్థలానికి చేరుకున్నాడు. వెంటనే పాపయ్యపేటకు చెందిన గజ ఈతగాళ్ల గాలిపు చేయగా అప్పటికే బాలుడు మృతిచెందడంతో వారు శవాన్ని ఒడ్డుకు చేర్చారు. అమ్మమ్మ వద్ద ఉంటూ ఇలా అఆకాల మరణం చెందిన బాలుడు మృతితో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. వచ్చిన తల్లిదండ్రులు కొడుకును పట్టుకొని గుండెలు బాదుకోవడంతో పలువురు కంటతడిపెట్టారు. బాలుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.

# పొలాల్లోకి దూసుకెళ్లిన లగ్జరీ బస్సు

- తప్పిన పెనుప్రమాదం
- డ్రైవర్‌తోపాటు ప్రయాణీకులకు గాయాలు

**జనగామ, మే22 ప్రభాతవార్త :**

అదపుతప్పిన ఆర్‌టీసీ లగ్జరీ బస్సు పొలాల్లోకి దూసుకెళ్లిన సంఘటన మంగళవారం ఉదయం జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. ఈఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి హన్మకొండకు వెళ్లుతున్న లగ్జరీ బస్సు జనగామ శివారు ఆర్‌టీసీ కాలనీ బైపాస్ వదనదకు రాగా బస్సుడ్రైవర్ ముందు ఉన్న లారీని ఓవర్‌టేక్ చేయబోయి అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాల్లోకి బస్సు దూసుకెళ్లింది. ఈ ఘటనలో బస్సులో 17మంది ప్రయాణీకులు ఉండగా అందులో పదిమందికి పైగా గాయాలు కాగా ఘటనపై సమాచారం అందకున్న స్థానికులు వైద్యసిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని ప్రయాణీకులను పరిశీలించి వెంటనే మరో బస్సు ద్వారా హన్మకొండకు తరలించారు. క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందచేస్తున్నారు. కాగా, ఘటనపై ఆర్‌టీసీ ఉన్నతాధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# సీఎం కప్ జిల్లా క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలిచిన మండల జట్టు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడల్లో కబడ్డీ విభాగంలో గోవిందరావుపేట మండల జట్టు ప్రథమ స్థానంలో నిలిచి మండల గౌరవాన్ని పెంచింది. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో గోవిందరావుపేట మండలానికి చెందని కబడ్డీ జట్టు ప్రథమ స్థానంలో రాణించి సత్తా చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని మారుమూల గ్రామమైన కర్లపల్లి ప్రాంతం నుండి క్రీడకు వెళ్లిన యువత కబడ్డీలో అద్భుతంగా రాణించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ములుగు జిల్లా స్థాయిలో కబడ్డీలో విజేతగా నిలిపి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి పెట్టిన ఆటగాళ్లను పేరుపేరునా శ్రీనివాసరెడ్డి అభినందించారు. వాలీబాల్ క్రీడల్లో కూడా మండల క్రీడాకారులు సత్తా చాటుతారని, సెమి ఫైనల్ వరకు వెళ్లిన జట్టు గెలిచి, ఫైనల్‌లో గోవిందరావుపేట మండలం గెలిచిందని తెలిపారు. క్రీడాకారులను అభినందించిన వారిలో వీటిలో యాలం ఆదినారాయణ, కనకయ్య, ములుగు జిల్లా కబడ్డీ క్రీడా అసోసియేషన్ సభ్యులు చింత కృష్ణ ఉన్నారు.



## పదవి ప్రమాణ స్వీకారోత్సవానికి వేలాదిగా తరలిరావాలి

### -మాజీ మండల అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పైడాకుల అశోక్ పటేల్ పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కృష్ణమూర్తి కూడా ఒకప్పుడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నో విజయాలను పార్టీకి అందించారని అన్నారు. బుధవారం ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో జరిగే ప్రమాణ స్వీకారం మహోత్సవానికి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వేలాదిగా తరలివెళ్లి వైక్ ర్యాలీతో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

## భారత దేశ దళిత వైతాళికుడు మ్యాదరి భాగ్యరెడ్డి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



భారత దేశ దళిత వైతాళికుడు, తొలి తెలుగు దళిత కిరణం మ్యాదరి భాగ్యరెడ్డి అని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బొంకూరి మధు, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిరా మణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, మహాత్మ జ్యోతి రావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ మిషన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మ్యాదరి భాగ్యరెడ్డి 135వ జయంతి వేడుకలను గోదావరిఖనిలోని తెలంగాణ అంబేద్కర్ భవన్ నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ భవన్‌లో సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ పోగుల రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ట్రస్ట్ భవన్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి మ్యాదరి భాగ్యరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు సలిగంటి ఓదెలు, కోండ్ర వెంకటేష్, జిలకర రామస్వామి, ఇందారపు రవి, పాత రాజయ్య, కాదాశి సాయి తేజ, మంతెన పవన్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు



## ఎన్‌హెచ్ఆర్సీ పట్టణ అధ్యక్షుడికి సన్మానం



**ములుగు, మే 23, ప్రభాతవార్త :**

జాతీయ మావన హక్కుల కమిటి ములుగు పట్టణ అధ్యక్షుడి బండారుపల్లి గ్రామానికి చెందిన కూరాకుల బాలకృష్ణను ఎంపీటీసీ ఇండ్ల సుజాత రాజు ఆధ్వర్యంలో మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాలుగు కమల్, బండి సుమన్, అమ్మ కుమారస్వామి, నరెంగుల పోషాలు, కాశరాజు రమేష్, ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



**మహాముత్తారం, మే 23, ప్రభాతవార్త**

కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా మహాముత్తారం మండలం ప్రేమ్‌నగర్ గ్రామంలో అడవిముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్ స్పెషల్ పార్టీ బృందంతో కార్డెన్ సర్చ్ నిర్వహించి గ్రామంలోని గుడుంబా స్థావరాలపూ దాడులు నిర్వహించారు. డ్రమ్ములను, బిందెలను ధ్వసం చేసి 600లీటర్ల బెల్లం పానకంను పారబోసినట్లు తెలిపారు. ఈదాడుల్లో వారితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏజెన్సీలో అంబులెన్స్ సేవలు ప్రారంభం

**గంగారం, మే 23, ప్రభాతవార్త**

ఏజెన్సీలోని గంగారం మండలం కోమట్లగూడెం కోదండరామాలయ కమిటీకి రోటరిక్లబ్‌వారు ఉచితంగా అందజేసిన అంబులెన్స్ సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయి. పూర్తి అటవీప్రాంతంలో ఉన్న గ్రామాల వారికి అత్యవసర వైద్యసేవలు అందడానికి పట్టణ ప్రాంతాలకు వెళ్లాలంటే ఇలాంటి అంబులెన్స్‌ల అవసరం ఎంతగానో ఉంటుంది. గత కొంతకాలంగా కోదండరామాలయ కమిటీ ఈ ప్రాంతంలో అమలు చేస్తున్న సేవా కార్యక్రమాలకు స్పందించిన నర్సంపేట రోటరీ క్లబ్ వారు వారం రోజుల క్రితం కమిటీకి అంబులెన్స్ అందజేసారు. అంబులెన్స్ సేవల ప్రారంభంలో భాగంగా కోమట్లగూడెం గ్రామానికి చెందిన పిడబోయిన నాగమణి పురుటి నొప్పులతో భాధ పడుతుండగా ఈ అంబులెన్స్‌లో నర్సంపేట ఆసుపత్రికి తరలించడం జరిగిందని, అక్కడ ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిందని ఆలయకమిటి చైర్మన్ సైప సురేష్ తెలిపారు. ఏజెన్సీలో అంబులెన్స్‌ను అందుబాటులోకి తెచ్చిన రోటరీక్లబ్ వారికి, దానిని నిర్వహిస్తున్న కోదండరామాలయ కమిటీ వారికి మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

# విఈఎస్ పేరుతో అనధికార కోచింగ్ సెంటర్..!




**-చర్యలు తీసుకోవాలని**

**ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్**

కాటారం, మే 23, ప్రభాతవార్త

విఈఎస్ పేరుతో కాటారం మండలకేంద్రంలో కోచింగ్ అకాడమీ పేరుతో వేలకు వేలు ఫీజులు దోపిడి చేస్తున్నటువంటి యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా సమ్మర్ సెలవులు ఇవ్వకుండా వేసవి కాలంలో కూడా విద్యార్థులకు కోచింగ్ ఇస్తున్నామనే సాకుతో ప్రగల్భాలు పలుకుతూ నడిపిస్తున్న సదరు కోచింగ్ సెంటర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ మంగళవారం ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు కోచింగ్ ఇస్తున్నాం అనే పేరుతో రూ.వేలకు వేల ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి రక్తాన్ని పీల్చినట్లు పీల్చి పిప్పి చేస్తున్నటువంటి సదరు అనధికార ప్రయివేటు యాజమాన్యంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు ప్రకటనలో పేర్కొన్న విధంగా మాట్లాడారు. మండలకేంద్రంలో గత రెండు నెలలుగా విఈఎస్ పేరుతో ప్రభుత్వం వేసవి సెలవులే ప్రకటించనప్పటికీని వేసవి సెలవులను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ఫీజులు, దోపిడి, విద్యా వ్యాపారమే లక్ష్యంగా పెట్టుకొని విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను మానసికంగా అనారోగ్యం పాలు చేస్తున్నటువంటి విఈఎస్ యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతో పాలు వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటం చేస్తామని హెచ్చరించారు. వారితో పాటు విష్ణు, రాకేష్, సాగర్ ఉన్నట్లు తెలిపారు.

కాటారం వార్త



## మోకా సర్వే చేయించి న్యాయం చేయండి..

**-ఆర్డీఓకు వినతి అందజేత**

మల్హర్‌రావు, మే 23, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలోని కాపురం రెవెన్యూ శివారులో గల సర్వే నంబర్ 92/285/86లో 1-20/2-20ఎకరాల భూమిని మోకా సర్వే చేయించి న్యాయం జరిగేలా చూడాలని మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన బాధిత రైతు మార్కు మంగళవారం భూపాలపల్లి ఆర్డీఓ కె.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. తమ భూమిని సర్వే చేపించుట కొరకు గత ఏడాది చలాన్ సొంతం కట్టానని ఏడాది దాటిన అప్పటి సర్వేయర్ అనారోగ్య కారణాల వల్ల తమ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రస్తుత సర్వేయర్, గిర్దావర్‌లతో తమ భూమిని సర్వే చేయించి న్యాయం చేయాలని వినతి పత్రంలో విన్నవించారు.



## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మహముత్తారం, మే 23, ప్రభాతవార్త

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్‌ను ప్రారంభించిన సందర్భంగా మహముత్తారం మండలంలో సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకంను నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శులు స్వీట్లను పంపిణీ చేశారు.

## సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

కొత్తగూడెం టౌన్, మే 23 - ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాల పురిటిగడ్డ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ సారథ్యంలో వచ్చేనెల 4వ తేదీన ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరిగే ప్రజాగర్జన భారీ సభను జయప్రదం చేయాలని సీపీఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక శేషగిరిభవన్‌లో సీపీఐ పట్టణ ముఖ్య నాయకులతో కలిసి ప్రజా గర్జన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. పోడు భూములకు పట్టాలు, దళిత గిరిజనులకు 3 ఎకరాల భూమి, నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు ఇవ్వాలని, పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని అదే విధంగా దళితబంధుతో పాటు అన్ని వర్గాల పేదలకు పేదల బంధు రూ.10 లక్షల ఆర్థిక సాయం ఇవ్వాలని, డ్వాక్రా సంఘాల గ్రూపులకు రుణాలు మాఫీ చేసి పది లక్షల వరకు వడ్డీలేని రుణం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయకుమార్, పిడుగు శ్రీనివాస్, పి.సత్యనారాయణ, చారి, గద్దం ప్రభాకర్, సోమయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## నిర్వాసితులందరికీ న్యాయం జరిగేలా చూస్తాం..

**-పునరావాస స్థలాల పంపిణీలో ఆర్డీఓ శ్రీనివాస్**

**-లాటరీ పద్ధతిలో ప్లాట్ల పంపిణీ**

**-నిరాకరించిన పలువురు కాపురం నిర్వాసితులు**



మల్హర్‌రావు, మే 23, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలోని ఓసిపి బ్లాక్-1లో ఇండ్లు కోల్పోయిన కాపురం 11మందికి, తాడిచర్ల ఎస్సీ కాలనీకి 8మందికి మొత్తం 19మందికి మూడో విడత మంజూరైన ఆర్అండ్ఆర్ పునరావాస స్థలాలను భూపాలపల్లి ఆర్డీఓ శ్రీనివాస్ ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావుతో కలిసి మంగళవారం మండలకేంద్రమైన తహశీల్దార్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. కాగా పలువురు కాపురం గ్రామ నిర్వాసితులు ఆర్అండ్ఆర్ పునరావాస స్థలాలు తీసుకోవాడానికి నిరాకరించారు. గతంలో తమ కుటుంబ సభ్యులకు ఇచ్చిన స్థలాల పక్కనే తమకు ఆర్అండ్ఆర్ ప్లాట్స్ కేటాయించాలని లాటరీ పద్ధతిలో తమకు వద్దని పునరావాస స్థలాలు తీసుకోవడానికి నిరాకరించారు. దీంతో ఆర్డీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రత్యామ్నాయంగా ఇతర ప్రాంతంలో ప్లాట్లు కేటాయించేందుకు చర్యలు తీసుకొని ప్లాట్లను కేటాయిస్తామని తెలిపారు. అనంతరం ఎస్సీ కాలనీకి సంబంధించిన 8మందికి పునరావాస భూహక్కు పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, నాయబ్ తాసీల్దార్ నగునూరి శ్రీనివాస్, గిర్దావర్ సరిత, జెన్‌కో ఏఈ వెంకటేశ్వర్లు, మల్లేష్, నిర్వాసితులు పాల్గొన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జేపిఎస్‌లు



మల్హర్‌రావు, మే 23, ప్రభాతవార్త

జేపిఎస్‌లను త్వరలోనే రెగ్యూలరైజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని కేసిఆర్ ప్రకటించడంతో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు మండల పరిషత్ కార్యాలయం సమీపంలో సిఎం కేసిఆర్ చిత్రపటానికి జేపిఎస్‌లు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు కర్లకంటి నరేష్, ప్రధాన కార్యదర్శి మారుపాక కుమార స్వామి, ఉపాధ్యక్షులు ప్రసాద్, కోశాధికారి సాయి చరణ్, కార్యదర్శులు రాజు, వంశీకృష్ణ, సరిత, సునీత, వెన్నెల, భాస్కర్ రెడ్డి, సమ్మరాజు, ప్రవీణ్, శివప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు



**-మహముత్తారం (అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి**

మహముత్తారం, మే 23, ప్రభాతవార్త

మండలంలో నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని మహముత్తారం (అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి అన్నారు. మంగళవారం వ్యవసాయ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో విత్తనాల షాపులను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా లైసెన్సలు, స్టాక్ రికార్డులు, బిల్‌బుక్స్, స్టాకులను పరిశీలించారు. డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను ఇవ్వాలని, రైతులకు పూర్తి వివరాలతో కూడిన బిల్ ఇవ్వాలని తెలిపారు. రైతులు లైసెన్స ఉన్న డీలర్ వద్ద నుండే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో తప్పకుండా బిల్ తీసుకోవాలని కోరారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈతనిఖీలో ఎస్ఐ సుధాకర్ దాసరి, మండల వ్యవసాయధికారి కె.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి వినోద్‌కుమార్‌కు కాంట్రాక్టు అధ్యాపకుల విజ్ఞప్తి



ఎడ్యుకేషన్ కేయూ, మే23 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి మంగళవారం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులైన బోయినపల్లి వినోద్‌కుమార్‌ను మినిస్టర్ క్వార్టర్స్‌లో కలవడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఆయన స్పందిస్తూ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్‌కు సంబంధించి ఇతర రాష్ట్రాల్లో ఏ విధంగా రెగ్యులరైజేషన్ అయినా కొన్ని ఆర్డర్ కాపీలను తెప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.రామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, డా. వెంకటేశ్వర్లు, డాక్టర్ సోమేశ్, డాక్టర్ దశరథం, సురేష్, డాక్టర్ యాదగిరి, డా.కర్ణాకర్, డా.నరేందర్, డా. శరత్, సుదర్శన్‌రెడ్డి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## నల్లబంగారు నేలలో మెరిసిన ముత్యం

*లక్ష్మీదేవిపల్లి, మే 23 - ప్రభాతవార్త:*
నల్లబంగారు నేలలో సాయికృష్ణ అనే ముత్యం మెరిసింది. సివిల్ సర్వీసెస్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సివిల్ సర్వీసెస్ సాధించడం తన చిరకాల స్వప్నం అని, కలలు కనడం, వాటిని సాకారం చేసుకోండి అనే అబ్దుల్‌కలాం మాటలకు ప్రేరణ పొంది తాను కూడా అదే పట్టుదలతో మూడు సంవత్సరాలు కష్టపడి సివిల్ సాధించానని సాయికృష్ణ తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు.

## యుపీఎస్సీలో నిరుపేద విద్యార్థికి 885 ర్యాంక్

రఘునాథపల్లి, మే22 ప్రభాతవార్త :
యుపీఎస్సీ ద్వారా మే లో జరిగిన పరీక్షల్లో రఘునాథపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ ప్రభాకర్-లక్ష్మీ దంపతుల మూడవ కుమారుడు కొయ్యడ ప్రణయ్‌కుమార్ అతి చిన్న వయసులో మొదటి ప్రయత్నంలోనే 885 ర్యాంకు సాధించి ఎంతోమంది పేద విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం ఫోన్‌లో సంప్రదించగా ప్రణయ్‌కుమార్ మాట్లాడుతూ తాను నాగారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించినట్లు తెలిపారు.



గజ్వేల్‌లో పాలిటెక్నిక్ పూర్తిచేసి తరువాత జెఎన్‌టీయు కూకట్‌పల్లిలో బీటెక్ ఎలక్ట్రానిక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం సివిల్స్ సాధించాలనే పట్టుదలతో ఏడునెలల క్రితం తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న బీసీ స్టడీ సర్కిల్‌లో చేరి సివిల్స్ ఎలాగైనా సాధించాలన్న తపనతో కష్టపడి చదివి సివిల్స్ 885ర్యాంకు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా స్టడీ సర్కిల్ నిర్వాహకులు ఆయనకు అభినందనలు తెలియచేశారు.

# దాడి చేసి ఇంట్లో ఉన్న నగదును ఎత్తుకెళ్లారు

- మాకు రక్షణ కల్పించండి...
- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు



*సుజాతనగర్, మే 23 - ప్రభాతవార్త:*
అకారణంగా మా మానాన మేం బ్రతుకుతుంటే మాపై దాడికి పాల్పడి కొట్టడంతో పాటు దుర్భాషలాడుతూ ఇంట్లో ఉన్న నగదును ఎత్తుకెళ్లారంటూ బాధితురాలు సుజాతనగర్ పోలీసులను ఆశ్రయించిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... మండలంలోని బేతంపూడి రైల్వేస్టేషన్ పంచాయతీ బేతంపూడి గ్రామ శివారులో తన ఇంటి స్థలం 4 గుంటల భూమిలో బానోత్ నాగమణి, భర్త కస్నాలు కిరాణా షాపు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. అయితే తమ షాపుపై, తమపై అదే గ్రామానికి చెందిన బానోత్ పోమ్య, రమేష్, అమర్‌సింగ్ అనే ముగ్గురు వ్యక్తులు దాడి చేశారని, తన భర్త బానోత్ కస్నాపై కర్రలతో, రాడ్‌లతో, మారణాయుధాలతో దాడి చేసి కొట్టడంతో నా భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని, ప్రస్తుతం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అదే విధంగా తనపై కూడా దాడి చేసి దుర్భాషలాడుతూ కొట్టారని, నిన్ను, నీ భర్తను, నీ కుటుంబాన్ని చంపేస్తామంటూ వారు బెదిరింపులకు పాల్పడ్డారని, సదరు ముగ్గురు వ్యక్తుల వల్ల తమకు ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించాలని, సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని బాధితురాలు నాగమణి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.








## సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

రాయపర్తి, మే 23, ప్రభాతవార్త
మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ సెక్రటరీల క్రమబద్దీకరణ విషయంపై సీఎం కేసిఆర్ సానుకూలంగా స్పందించినందుకు గాను మంగళవారం సీఎం కేసిఆర్, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, ఎర్రబెల్లి దయాకర్‌రావుల చిత్ర పటానికి మండల పంచాయతీ కార్యదర్శులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి.కిషన్, ఎంపివో రామ్మోహన్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు భూక్య మహేందర్, ఇల్లందుల అంబేద్కర్, రాకేష్, శివకుమార్, రాజాబాబు, దేవేందర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కేయూలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్


ఎడ్యుకేషన్ కేయూ, మే23 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ గెస్ట్‌హౌస్ వద్ద కాకతీయ ఇంజనీరింగ్ కళాశాల అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.మల్లారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆసిమ్ ఇక్బాల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల రవీందర్‌కు శుభాకాంక్షలు

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :



తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమైక్య చైర్మన్‌గా నియమితులైన పిట్టల రవీందర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు అశోక్‌ముదిరాజ్, మహాసభ అధ్యక్షులు నీల గట్టయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా మత్స్యకార డైరెక్టర్ నీల రాజు ముదిరాజ్, జనగామ జిల్లా మహిళ అధ్యక్షురాలు చిన్నబోయిన రేఖ రాజు ముదిరాజ్ తెలిపారు.

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రెండు లక్షల ఇన్సురెన్స్ చెక్కు అందజేత

**నర్సంపేట, మే 23, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న మోతె శ్రీలత అనే కార్యకర్త ప్రమాధవశాత్తు మరణించగా బిఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరైన రూ.2లక్షల చెక్కును అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కేసిఆర్ ముందస్తు చూపుతో కార్యకర్తల కుటుంబాల్లో ఏదైనా జరగరానిది జరిగితే వారి కుటుంబ సంక్షేమంపై ప్రభావం పడోద్దని, పార్టీలో సాధారణ సభ్యత్వం



అయినా క్రియాశీల సభ్యత్వమైనా సభ్యులు ఎవరైనా ప్రమాధవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం జరిగింది. పార్టీ పరంగా కార్యకర్తల సంక్షేమం విషయంలో సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాధవాత్తు మరణిస్తే రెండు లక్షల ఇన్సురెన్స్ చెల్లించడంలో బిఆర్ఎస్ పార్టీ భారతదేశంలోనే ముందు వరుసలో ఉంటుందన్నారు. ఎలాంటి పరైవి లేకుండా సభ్యత్వం తీసుకున్నటువంటి అన్ని కులాలకు చెందిన కార్యకర్తలకు లాభ పొందే విధంగా ఈ పథకాన్ని రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గిరిజన తండాలో మహర్దశ

**- కందికృష్ణారెడ్డి**

**చెన్నారావుపేట, మే 23, ప్రభాతవార్త**

గిరిజన తండాలు ఆవాస ప్రాంతాలకు బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే మహర్ధశ లభించిందని బిఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని ఖాదర్‌పేట, గొల్లపల్లి, గ్రామాల మీదుగా కోరం కుంటతండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో రూపాయలు ఒక కోటి 80 లక్షలు మంజూరి అయ్యాయి. అట్టి రోడ్డు నిర్మాణ పనులను వైస్ ఎంపిపి మంగళవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండావాసుల చిరకాల కోరిక బీటీ రోడ్డు అన్నారు. అట్టి రోడ్డు నిర్మాణం ఎమ్మెల్యే సహకారంతో కళ నెరవేరిందన్నారు. ఇందుకు గిరిజనులు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు. ఇప్పటికే తండాలు గ్రామ పంచాయతీలు ఏర్పడగా అన్ని తండాల్లో మౌలిక వసతులు కల్పించిన ఘనత ప్రభుత్వానిదే అన్నారు. రానున్న రోజుల్లో తండాల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఇందుకు తండావాసులంతా ఐక్యంగా ఉండి మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో



జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుండె మల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు అనుముల కుమారస్వామి, బానోతు రమేష్, దారావత్ కిషన్, ఎంపిటిసి దారావత్ శ్రీను, కడారి సాయిలు, ఉపసర్పంచ్ కొంకటి రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు చింతం మహేందర్, విజేందర్, నాయకులు పెంత బుచ్చిరెడ్డి, పెల్లి రాజశేఖర్, రవీందర్, అరిగెల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పివైఎల్ రాష్ట్ర రెండో మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**దుగ్గొండి, మే 23, ప్రభాతవార్త**

పివైఎల్ జూన్ 5, 6 ఖమ్మంలో జరిగే తెలంగాణ రెండో రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పివైఎల్ ఆధ్వర్యంలో మంగళవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండలంలోని స్వామిరావుపల్లి గ్రామంలో పాల్గొని పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సుమన్ మాట్లాడుతూ దేశాభివృద్ధి పురోగమణంలో యువ శక్తి కీలకమైందన్నారు. మూడ విశ్వాసాలతో సనాతన సంప్రదాయాలతో యువను కట్టుబడి వేయాలని కేంద్ర పాలకులు వ్యూహం పన్నుతున్నారన్నారు. ఏ జనాభాలోనూ యువ శక్తి 60 కోట్లకు పైగా ఉందన్నారు. ఖమ్మంలో జరిగే రాష్ట్ర రెండో మహాసభకు గ్రామాల నుండి తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, బన్ని, సాయి, శివాజీ, శివ, నిఖిల్, శ్రీను, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట, మే 23, ప్రభాతవార్త**

మండతలంలోని చెరువు కొమ్ముతండా గ్రామంలో బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోడ దంజ్యానాయక్ కుమారుడు బోడ రాజు అకాల మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఆ పార్టీ మండల నాయకులు బోడ భద్రునాయక్ తండాకు చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొని మనోధైర్యం కల్పించారు. వీరి వెంట బోడ మురళీనాయక్, బోడ సాగర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## సీనియర్ సిటిజన్స్ నూతన భవనానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



**నర్సంపేట, మే 23, ప్రభాతవార్త**

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో నర్సంపేట నియోజకవర్గంలోని సీనియర్ సిటిజన్స్ అండ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన భవనానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా మంగళవారం భూమి పూజి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, రిటైర్డ్ ఎంప్లాయిస్, సీనియర్ సిటిజన్లు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, మే 23, ప్రభాతవార్త**

11వ వార్డులో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ వెనుకాల గల స్థలంలో రూ. 30లక్షలతో నిర్మించబోతున్న యనిమల్ కేర్ సెంటర్, ఆరవ వార్డులో మోడల్ వైకుంఠ దామముకు వెళ్లే దారికి రూ. 5లక్షలతో వేయబోతున్న మెడల్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, నాయిని వెంకటస్వామి, శ్రీదేవి సుధాకర్‌రెడ్డి, గడ్డమీది సునిత, మునిగాల వెంకటరెడ్డి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఎంపి బ్రీజ్ భూషన్ చరణ్‌సింగ్‌ను కఠినంగా శిక్షించాలి



**నర్సంపేట, మే 23, ప్రభాతవార్త**

రెజ్లింగ్ క్రీడాకారులపై లైంగిక వేదింపులు చేసిన ఎంపి బ్రిజ్‌భూషన్ చరసింగ్‌ను కఠినంగా శిక్షించాలని ఎన్ఐఎఫ్‌డబ్ల్యూ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత డిమాండ్ చేశారు. మంగళవారం సంతకాల సేకరణ చేపట్టి క్రీడాకారిణికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులపై లైంగిక వేదింపులకు పాల్పడిన అతన్ని కఠినంగా శిక్షించాలని ఎంపి పదవి నుండి తొలగించి బిజెపి పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. బిజెపి పరిపాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని యావత్తు భారతదేశ మొత్తం క్రీడాకారులపై జరిగిన లెంగిక వేదింపులు ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తూ ఉన్న ప్రధానమంత్రి మోడి పట్టించుకోవడం లేదని మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని ఆపకుండా మహిళలపై అత్యాచారం చేసే బిజెపి నాయకులను కాపాడుకోవాలని చూస్తున్నారని ఇప్పటికైనా అతనిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైఖ్య యశోద, కమల అరుణ, హంస మంజుల, గడ్డం సంతోష, మాతంగి అనూష, ఎండి. పర్వీన, సోని, సింగారపు ప్రమీల, బక్కి జ్యోతి అయిత రజిత పాల్గొన్నారు.

## సీఎస్ఐ చర్చి ఫాదర్‌ను సన్మానించిన కౌన్సిలర్

**నర్సంపేట, మే 23, ప్రభాతవార్త**



బదిలీపై వెళ్తున్న సీఎస్ఐ చర్చి ఫాదర్ ఏ.దయాకర్‌ను శాలువాతో సత్కరించినా అనంతరం సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ విధి నిర్వాహణలో బదిలీలు తప్పవని గత రెండు సంవత్సరాలుగా సీఎస్ఐ చర్చికి చైర్మన్‌గా ఫాదర్గా కొనసాగిన దయాకర్ చర్చి అభివృద్ధికి కృషి చేశారని వారు బదిలీపై వెళ్లేచోట కూడా ఇదే విధంగా అభివృద్ధికి పాటుపడుతూ నిండు నూరేళ్లు వారి దంపతులు ఆరోగ్యం ఉండాలని ఆ దేవుని కోరారుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సారంగంగౌడ్, కాంగ్రెస్ నాయకులు, దండెం రతన్‌కుమార్, కటారి ఉత్తంకుమార్, చర్చి అధ్యక్షులు కాంపెల్లి, సురేష్, పాల్గొన్నారు.

# ములుగు వార్త

## సంద బాబును పరామర్శించిన ఐఈఆర్పీలు

### రూ.20 వేలు ఆర్థిక సహాయం



**వెంకటాపూర్, మే 23, ప్రభాతవార్త :** ప్రముఖ రచయిత, సామాజిక ఉద్యమకారులు, సీనియర్ జర్నలిస్టు సంద బాబు తల్లి మరణించడంతో పాటు ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఐఈఆర్పీలు అడవిరంగాపురం గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి, బాబు ఆరోగ్య పరిస్థిని అడిగి తెలుసుకున్నారు. సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న ఐఈఆర్పీలు రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాత పిత వెల్ఫేర్ సొసైటీ స్థాపించి ఎందరో ఒంటరి మహిళలకు, వితంతువులకు, దివ్యాంగులకు, అనాథ పిల్లలకు, వృద్ధులకు ఆశ్రయం కల్పించారని అన్నారు. తన జీవితమంతా సమాజ హితానికే అంకితం చేసిన సంద బాబు అనారోగ్యంతో బాధపడుతూ చివరి దశలో ఉండటం బాధాకరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు సుమ, సుమన్, సుబ్బారెడ్డి, రమేష్, గంగాధర్, రవి, రమేష్, సీఆర్పీలు కుమార్ పాడియా, దేవేందర్, కంప్యూటర్ ఆపరేటర్ విష్ణు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ కరుణాకర్ లు పాల్గొన్నారు.

## డీఏఓ గౌస్ హైదర్‌కు ఘన సన్మానం



**ములుగు, మే 23, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్‌ను తోటి ఉద్యోగులు సోమవారం శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్సు నుండి ఆయన గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 31 సంవత్సరాలుగా కరొకే సంగీతంలో సుమారు 500 గేయాలు పాడినందుకు గాను ఈ అవార్డు అందించారు. భారత దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో గౌస్ హైదర్ కు డాక్టరేట్ అందించి సత్కరించారు. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన కలెక్టరేట్ సమావేశపు హాలులో వ్యవసాయ శాఖకు చెందిన ఏడీ, ఎంఏఓలు, ఏఈఓలు సన్మానించారు.

## మృతుడి కుటుంబానికి గోవింద్ నాయక్ పరామర్శ



**ములుగు, మే 23, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని జీవింతరావుపల్లె గ్రామానికి చెందిన చాతాల పోషాలు మరణించగా విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైకానీ ఓదెలు, కలాలి అనిల్, బల్గూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల నమోదులో అవగాహన లేని మొక్కజొన్న రైతులు

**పంట నమోదు చేసుకోవడంలో నిర్లక్ష్యం**

**కొనుగోలులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైనం**

**వ్యవసాయాధికారులు కోరినప్పటికీ పట్టించుకోని తీరు**



**ములుగు, మే 23, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని మొక్కజొన్న సాగుచేసే కొంత మంది రైతులు పంట నమోదు చేసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీనితో మొక్కజొన్నలు అమ్ముకోవడంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటల నమోదు చేసుకోండని వ్యవసాయాధికారులు కోరినప్పటికీ కొంత మంది రైతులు ఏ కారణం చేతనో కాని నమోదు చేసుకోవడంలో ఆసక్తి చూపలేదు. దీనితో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి మొక్కజొన్న కొనుగోలు చేసే క్రమంలో రైతులు పంటను నమోదు చేసుకోకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా ములుగు మండలంలో భూపాల్ నగర్, రాంచంద్రాపూర్, కొడిశల కుంట, గుర్తూరు తండ, ముద్దునూరు తండ, శివతండ, అబ్బాపురం, జాకారం తదితర గ్రామాల్లో రైతులు మొక్కజొన్న పంట సాగుచేస్తున్నారు. వరి పంటకంటే మొక్కజొన్న లాభాదాయకం కావడం పెట్టు బడి తక్కువ ఉండటం, ఎరువులు, పురుగు మందుల మేనేజ్ తక్కువగా ఉండటంతో రైతులు మొక్కజొన్న సాగువైపు మొగ్గు చూపుతున్నారు. మొక్కజొన్న ఎకరాకు సు మారు 40 క్వింటాలు దిగు బడి రావడం, క్వింటాలుకు రూ. 2 వేలకు పైబడి ఉండటంతో రైతులు మొక్కజొన్న సాగు చేశారు. అవగాహన కలిగిన రైతులు పంటలను నమోదు చేసుకోవాలనే సంకల్పంతో వ్యవసాయాధికారుల వద్దకెళ్లి తాము పండించిన పంటను నమోదు చేసుకున్నారు. అయితే నూటికి 70 శాతం మంది రైతులు తాము పండించే పంటలను నమోదు చేసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉన్నారు. ఈ విషయం పై మండల వ్యవసాయాధికారుల ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో వ్యవసాయ ఎక్స్‌టెన్షన్ అధికారులు నమోదుకు రైతులను సూచించినప్పటికీ కొంత మంది పట్టించుకోలేదని తెలిసింది. ఈ నేపథ్యంలో రైతులు పంటలను నమోదు చేసుకోవాలని భూపాల్ నగర్ ఏఈఓతో పాటు మరికొంత మంది వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి రైతులను కోరారు. అయితే కొన్ని గ్రామాలలో పట్టాలేని భూముల్లో సాగుచేసినందున పంట నమోదు చేయలేకపోయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా రైతులు అవగాహన పెంపొందించుకొని పంటల నమోదు చేసుకోవడం లో తగిన జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ అధికారులు కోరుతున్నారు.

## పంటల నమోదుతో రైతుకే లాభం

**స్నేహ ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ అనంతరెడ్డి**



పంటల నమోదుతో రైతులకు లాభం ఉంటుందని రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన స్నేహ ఉత్పత్తిదారుల స ంఘం డైరెక్టర్ నాగిడి అనంత రెడ్డి అన్నారు. రైతులు తాము సాగుచేస్తున్న వివిధ రకాల పంటల వివరాలను గ్రామ స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారికి అందించి నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. పంటల నమోదు చేసుకోవడం వలన కొనుగోలు వ్యవహారంలోగాని, పంట నష్టపోయిన సందర్భాలలో గాని రైతులకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఓటరు నమోదు రూపకల్పనలో సమన్వయం అవసరం

**డీఆర్వో కూతాటి రమాదేవి**



**ములుగు, మే 23, ప్రభాతవార్త :** ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ లెవల్ అధికారులు, రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల సమన్వయం అవసరమని 109-ములుగు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి కూతాటి రమాదేవి అన్నారు. ములుగు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ములుగు జిల్లా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బూత్ లెవల్ అధికారుల వివరాల జాబితాను, ఓటరుగా నమోదుకై అభ్యర్థనలు, జాబితాలను ములుగు జిల్లా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇవ్వడం జరిగింది. పై వివరాలపై తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను కోరడం జరిగింది. ములుగు నియోజకవర్గ ప్రాంత ఓటర్లందరూ వారి ఓటును తమ తమ బూత్ లెవల్ అధికారి, ఓటరు నమోదు అధికారి, ములుగు నియోజకవర్గం కార్యాలయంలో గల ఓటరు జాబితాలో సరి చూసుకోవాలని, కొత్తగా ఓటరుగా నమోదుకై ఫారం 6 పెట్టుకోవాలని, ఓటరు జాబితాలో గల ఓటర్ల వివరాల సవరణలు ఫారం 8 పెట్టుకోవాలని రమాదేవి తెలిపారు. ఈ సమావేశంలో ములుగు తహసీల్దార్ ఎం. సత్యనారాయణ స్వామి, డిటి ఎలక్షన్ కె. విజయ కుమార్, సీనియర్ సహాయకులు వి. మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 7న ములుగుకు కేటీఆర్ రాక



**ములుగు, మే 23, ప్రభాతవార్త :** ములుగు జిల్లాకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్నందున ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ పట్టణ కేంద్రంలోని తంగేడు ప్రదేశంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసేందుకు మంగళవారం ప్రాథమిక ఏర్పాట్లను పరిశీలించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పూర్తయినందున ఆయన కారా ్యలయాన్ని అలంకరించేందుకు నాయకులకు సూచనలు ఇచ్చారు. బహిరంగ సభ స్థలం, పార్కింగ్ స్థలాలను హెలీ ప్యాడ్ ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, ఏటూరునాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, మంగపేట మండల ఇంచార్జీ తుమ్మ మల్లారెడ్డి, నియోజకవర్గ యువనజన ఇంచార్జీ కోగిల మహేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, నాయకులు బైకాని సాగర్, మాచర్ల ప్రభాకర్, వేల్పూరి సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాంచంద్రాపూర్‌లో మొక్కజొన్న కొనుగోళ్లు ప్రారంభం

**కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**కొనుగోలు సెంటర్ నిర్వాహకులు కన్నెబోయిన సురేష్**

**ములుగు, మే 23, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాంత రైతులు పండించిన మొక్కజొన్నలను మార్క్‌ఫెడ్ వారు కొనుగోలు చేసి గిట్టుబాటు ధర అందించేందుకు ఓడిసిఎంఎస్ ఆధ్వర్యంలో సెంటర్ ఏర్పాటైంది. ఈ సందర్భంగా సెంటర్ నిర్వాహకులు కన్నెబోయిన సురేశ్ మాట్లాడుతూ రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జొన్నలను పరిశుభ్రంగా తయారు చేసి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఆయన కోరారు. మొక్కజొన్న క్వింటాలుకు రూ. 1962 లు గిట్టుబాటు ధరను రైతులకు ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన పేర్కొన్నారు.



# దర్జాగా ఫంక్షన్‌హాల్... రిసార్ట్ నిర్మాణం..

## ఇటు ఆర్‌అండ్‌బి రోడ్డు... అటు ఎస్సారెస్పీ కాల్వ అక్రమణ..

## అతిక్రమణలపై హైడ్రామా.. అధికారుల ఉదాసీనత

**నర్సంపేట, మే 23, ప్రభాతవార్త**

నర్సంపేట, వరంగల్ ప్రధాన రహదారి పక్కన అనుమతి లేకుండానే ఓ ఫంక్షన్‌హాల్, రిసార్ట్ నిర్మాణం దర్జాగా కొనసాగుతుంది. ఒక వైపు ఆర్‌అండ్‌బి రోడ్డు, మరోవైపు ఎస్సారెస్పీ కాల్వ అక్రమణ చేసి వ్యాపార అవసరాలకు ఉపయోగించుకునే ప్రయత్నం కొనసాగుతున్నప్పటికి రెండు శాఖల అధికారులు ఉదాసీనత వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏమిటో అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా వ్యవసాయేతర అవసరాలకు భూమిని ఉపయోగించదలుచుకుంటే నాలా అనుమతి, నిర్మాణానికి సమీప ఆర్‌అండ్‌బి, ఎస్సారెస్పీ అధికారులచే నో అబ్జక్షన్ సర్టిఫికేట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాతనే గ్రామ పంచాయతీకి టిపిసిసి అధికారుల అనుమతి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. మౌళికంగా ఇలాంటివి ఏమి లేకుండానే నిబంధనలకు విరుద్ధంగా దాదాపు నిర్మాణాలను పూర్తి చేశారు. నిబంధనల అతిక్రమణ జరిగిందని ఎత్తిచూపుతూ పత్రికా కథనాలతో వెలుగులోకి తెస్తే దొంగే... దొంగా...! అన్నట్లు దొంగ ఎవరంటే బుజాలు తరుముకున్నట్లు నిస్సిగ్గుగా బురదజల్లే ప్రయత్నాలపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి.

### అడుగడుగునా నిబంధనల అతిక్రమణ...అధికారుల ఉదాసీనత..!

వంద ఫీట్ల విస్తరణ కలిగిన ఆర్‌అండ్‌బి రోడ్డుకు ఫంక్షన్‌హాల్ నిర్మించాలంటే కనీసం 20 అడుగుల సెట్‌బ్యాక్ కావాల్సి ఉంది. ఇక్కడ మాత్రం ఆర్‌అండ్‌బి రోడ్డును ఆక్రమించేసి గ్రీనరీ కంపౌండ్ వాల్ నిర్మాణం చేసినట్లు కనిపిస్తుంది. ఆర్‌అండ్‌బి ఇంజనీర్ అధికారులు అటువైపు కన్నెత్తయినా చూడక పోవడం విడ్డూరంగా మారింది. ఇక ఫంక్షన్‌హాల్‌కు రిసార్ట్‌కు పార్కింగ్ స్థలం ఎక్కడ అనేది ప్రశ్నార్థకమనే చెప్పవచ్చు. మరోవైపు ఎస్సారెస్పీ కాల్వకు 14 మీటర్ల ఆయకట్టును ఏర్పాటు చేశారు. ఇరువైపుల రోడ్డును తన ఫంక్షన్‌హాల్ రిసార్ట్‌లో కలిపివేసి సీసీతో చదును చేశారు. రెండు ప్రదేశాలలో కాల్వను పూడ్చేసి నామమాత్రంగా దానిపై స్లాబ్ వేశాడు. దీంతో కాల్వ పూడుకు పోయింది. సీసీతో గచ్చు వేసి తన సొంత అవసరాలకు కాల్వ పక్కనే రిసార్ట్‌లోకి రోడ్డుగా మార్చేశాడు. ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తున్నారని ఈ లోపాలను ఎత్తి చూపుతూ పత్రికలు కథనాలతో వెలుగులోకి తీసుకొస్తే నిర్మాణదారుడు జీర్ణించుకోలేక నిందారోపణలు చేయడం శోచనీయంగా మారింది. ఎస్సారెస్పీ, పంచాయతీ అధికారులు నోటీసులు ఇచ్చేసి సందర్శణలు చేసి చేతులు దులుపు కుంటున్నట్లే ఉందని చెప్పక తప్పదు.

ఎలాగోలా నోటీసులకు స్పందించినట్లే డ్రామాలు ఆడి అనుమతి వచ్చే వరకు నిర్మాణాలు నిలిపి వేయడమైనదని అంటూ ఓ ఫ్లెక్సీ బోర్డును ఏర్పాటు చేశారు. దానిని చూసి పంచాయతీ అధికారులు సంతృప్తి చెంది సంబురపడ్డారు. ఇకా ఎస్సారెస్పీ ఇంజనీర్ అధికారులు ఏకంగా పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిర్మాణాలు ద్వంసం చేసి ఆక్రమించాడని ఫిర్యాదులో పేర్కొన్నప్పటికి స్పందన లేదు. కేసులు కట్టాల్సి వస్తుందని పోలీసుల హెచ్చరికలకు బయపడ్డట్లు కాల్వపై ఇరువైపుల నామమాత్రంగా ఇనుప పైపులను కట్ చేసి తొలగించారు. మిగతా ఆక్రమణలు మాత్రం అలాగే ఉన్నాయి. కాల్వ మీదనే దారి ఏర్పాటు చేసుకొని నాలుగు ఎకరాలలో రిసార్ట్ నిర్మాణ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. దీని అనుమతికి ఎలాంటి దరఖాస్తు చేయలేదని పంచాయతీ అధికారులు చెప్పారు. ప్రభుత్వ స్థలాలు ఆస్తులు ఆక్రమించి ద్వంసం చేయడంపై పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సామాన్యుడిపై ఫిర్యాదు వస్తే త్వరితగతిన స్పందించే పోలీసులు ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా రెండు శాఖల అధికారులు కాల్వను రక్షించి ఎస్సారెస్పీ నీరు వచ్చేలా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఫంక్షన్‌హాల్, రిసార్ట్ నిర్మాణానికి అనుమతి ఇచ్చే ముందు భౌతికంగా నెలకొన్న అభ్యంతరాలు, ఆక్రమణలు, నిబంధనల అతిక్రమణలను పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





# జిల్లా క్రీడల్లో మెరిసిన ఏపూరు బిడ్డలు

## సిఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



నవీన్



తరుణ్

**గూడూరు, మే 23, ప్రభాతవార్త**

సిఎం కప్ టోర్నీ 2023కు జరుగుతున్న క్రీడాపోటీల్లో మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. మండల, జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని విజయకేతనం ఎగురవేసి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సిఎం కప్ టోర్ని మండలస్థాయి క్రీడోత్సవాలు ఈనెల 15 నుండి మూడు రోజుల పాటు స్థానిక బాలుర హైస్కూల్‌లో నిర్వహించగా వాలీబాల్, కోకో, కబడ్డీ, అథ్లెటిక్స్‌కు పలువురు క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మూడు రోజులుగా కొనసాగుతున్న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న మండల క్రీడాకారుల్లో ఏపూరుకు చెందిన ఇద్దరు క్రీడాకారులు అథ్లెటిక్స్‌లో, కోకో క్రీడలో తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఏపూరు గ్రామానికి చెందిన బానోతు తరుణ్ లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర పోటీలకు ఎంపిక కగా అదే గ్రామానికి చెందిన వాంకుడోతు నవీన్ కోకోలో తన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గ్రామ సర్పంచ్ వాంకుడోతు మౌనికదిలీప్‌నాయక్ తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు తమ గ్రామానికి చెందిన క్రీడాకారులు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఇదిలా ఉండగా ఏపూరు క్రీడాకారులు తరుణ్, నవీన్‌లు రాష్ట్రస్థాయి క్రీడలకు అర్హత సాధించడం పట్ల ఎంపిడిఓ రోజారాణి కూడా హర్షం వ్యక్తం చేసి వారిని అభినందించారు. రాష్ట్ర క్రీడల్లో కూడా తమ ప్రతిభను ప్రదర్శించి గూడూరు మండలానికి పేరు తేవాలని కోరారు.

# డా.శ్రీనివాస్ మరణం తీరని లోటు

## కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి వైద్య సేవలు

## రెండు దశబ్దలుగా వైద్య వృత్తిలో ప్రత్యేక విశిష్ట సేవలు



**కమలాపూర్ ప్రభాతవార్త మే 23:**

కరోనా క్లిష్ట సమయంలో ప్రాణాలకు తెగించి విశిష్ట సేవలందించి అనేక మందికి ప్రాణదానం చేసి ఉత్తమ వైద్యుడిగా అవార్డు అందుకున్న హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గట్టు శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యం బారినపడి మంగళవారం తుది శ్వాస విడిచారు. రెండు దశబ్దాలుగా వైద్య రంగంలో విశేష సేవలందించి జిల్లాలోని కమలాపూర్, భీమదేవరపల్లి, హనుమకొండ మండలాల్లో వేలాది మందికి ప్రాణాధాతగా నిలిచి హనుమకొండ జిల్లా వైద్య రంగంలో సుపరిచితుడుగా నిలిచిన డాక్టర్ శ్రీనివాస్ అనారోగ్యం కారణంగా హన్మకొండ పట్టణంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన పనిచేసిన ముల్కనూర్ సొంత మండలం కమలాపూర్‌లో విషాధ చాయలు అలుముకున్నాయి. డా,శ్రీనివాస్ లేని లోటు వైద్య రంగానికి తీరని లోటని వైద్య నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఎంతో మందికి వైద్యం అందించి ప్రాణాలను నిలపిన డాక్టర్ తన ఆరోగ్యం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం కోసం పాటుపడుతూ కనీసం ఇంటికి కూడా రాకుండా నిరంతరం వైద్య సేవలు అందించి ఉన్నతాధికారుల ప్రశంశలకు పాటుగా మంత్రుల మీదదుగా ఆవార్డు అందుకున్నారు. కానీ తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడంతో అనారోగ్యం బారిన పడి చనిపవడంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.

# వైభవంగా ధుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం

## కోలాహాలంగా నడిచిన భోనాల సందడి

## లోక్యతండలో మిన్నంటిన భోనాల సంభరాలు



**వేలేరు ప్రభాతవార్త మే 23:**

ఆదిపరాశక్తి హిందువులు కొలిచే దేవతల్లో ప్రప్రదమంగా పూజలు అందుకుంటున్న అమ్మవారు మహిషాశుర మర్థిని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా భక్తులకు కనుల విందుగా సోమవారం ఉదయం వేలేరు గ్రామంలో జరిగింది. మండలంలోని లోక్యతండలో నూతనంగా నిర్మించ బడ్డ దుర్గామాత ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వేద బ్రాహ్మనోత్తముల మంత్రోచ్చరణ నడుమ గ్రామ ప్రజల మధ్య కనువిందుగా జరిగింది. రాత్రి నుండి ప్రతి ఇంటి ఆడపడుచు అమ్మవారి బోనం ఎత్తి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో త్రిశూల దారిని రక్షణ దేవత దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన విజయవంతంగా ప్రతిష్టించేందు కృషి చేసిన వేపుల గడ్డ తండ, లోక్యతండ, మిరపకుంట తండ, గ్రామ ఆడపడుచులకు అన్నదమ్ములకు బందుమిత్రులకు గ్రామ సర్పంచ్ మరావత్ అనురాధ లంగం ఉపసర్పంచ్ లలితా రమేశ్, గ్రామ పాలక వర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక దాతలు విగ్రహ దాతలు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జడ్పీటిసి కి మాతృవియోగం

## పరామర్శించిన ఎమ్మెల్యే సతీష్‌బాబు ప్రజాప్రతినిధులు

**భీయదేవరపల్లి ప్రభాతవార్త మే 23:**

భీమదేవరపల్లి జెడ్పీటిసి వంగ రవి తల్లి వంగ కొమురమ్మ అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు మృతికి కారణాల తెలుసుకొని జడ్పిలిసి వంగ రవితోపాటు కుటుండ సభ్యులైన వంగ రాజయ్య వంగ కుమారస్వామి వంగ కృష్ణమూర్తి జడ్పీటిసి సతీమణి ముల్కనూర్ మాజీ సర్పంచ్ వంగ అరుణ రవీందర్ తదితర కటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేష్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారుపాటి మహేందర్, జిల్లా కోఆప్షన్ సభ్యులు షరీపుద్దీన్, కొత్తకొండ దేవస్థాన అభివృద్ధి కమిటి చైర్మన్ కుమారస్వామి, ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, రంగయ్యపల్లి సర్పంచ్ యామ వెంకట రాము, గట్ల నర్సింగాపూర్ సర్పంచ్ తిరుపతిరావు, ముల్కనూర్ ఎంపిటిసి అప్పని పద్మ బిక్షపతి బొల్లంపల్లి రమేష్ సీనియర్ నాయకులు నవాబ్ పాషా మండల ఉత్సవ కమిటీ చైర్మన్ బదుగుల అశోక్ మండల టిఆరెఎస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి గుదికందుల రాజు గ్రామ శాఖ టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి గుడికందుల పూర్ణ చందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లను సద్వినియోగం చేసుకోండి

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ శాంతినగర్ కాలనీలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్‌ఆర్‌ఆర్ (రెడ్యూస్ రియస్డ్, రీస్లైక్లింగ్) సెంటర్‌ను స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, స్థానిక పెద్దలు, డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు తమకు అవసరం లేని వస్తువులను మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే త్రిబుల్ ఆర్ సెంటర్‌కు అందజేయాలని కోరారు. తద్వారా ఎవరికైతే ఈ వస్తువులు అవసరం ఉంటాయో వారు ఈ సెంటర్ వద్దకు వచ్చి ఉచితంగా తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎన్, ఎల్లస్వామి, మెప్మా సీవో, జవాన్‌గోల్కొండ కుమారస్వామి, డివిజన్ల ముఖ్య నాయకులు,ఆర్పీలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# ఆశ్రయాన్ని కోల్పోయిన నిరాశ్రేయులు

### అకాల వర్షంతో కూడు గుడ్డా నేలపాలు

### గాలి వానతో ఇల్లూ వాకిలి నేల మట్టం

### నిలువ నీడలేక రోడ్డున పడ్డ సామాన్య ప్రజలు







**వరంగల్ ప్రభాతవార్త మే 23**

నగరంలో కురిసిన అకాల గాలీ వాన భీవత్సంతో నగరంతో పాలు నగర శివార్లలోని గుడిసెలు రేకుల ఇండ్లు కూలిపోయి చెదిరిపోయి సామాన్య ప్రజలు రోడ్డున పడ్డారు. మంగళవారం వరంగల్ తూర్పు 36వ డివిజన్ చింతల్ ప్రాంతంలోని జెబి నగర్, ఆర్ఎస్ నగర్ గుడిసెవాసులకు డివిజన్ నాయకులు ఐటి సోషల్ మీడియా ఇంచార్జ ఆడెపు వెంకటేశ్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు బిజెపి శ్రేణులు సంయుక్తంగా నష్టపోయిన వారిని పరమిర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ డివిజన్ల ప్రాంతాల్లోనే రోడ్డున పడ్డ సామాన్య జ్రలను ఆదుకోకుండా అధికార పార్టీ సమ్మేళణం కార్యక్రమాలు నిర్వహించుకోవడం సిగ్గుచేటు అన్నారు. అధికార యంత్రాంగం సైతం పాక్షికంగా సహాయ చర్యల తీసుకోక పోవడం, అధికార పార్టీలకు కార్యకర్తలుగా మారడం అత్యంత బాధాకరం అన్నారు. అకాల వర్షాల కారణంగా ఇండ్లపై కప్పు ఊడిపోవడం గుడిసెలు లేచిపోవడం గోడలు కూలి పోవడం ఇంట్లో వస్తువులు చెల్లాచెదరు కావడంతో నివాసం కోల్పోయిన వారికి పునర్మిణానికి తమవంతు ఆర్థికంగా సహాయం అందజేశామని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి విచారణ జరిపి పూర్తిస్థాయిలో నష్టపోయిన వారికి 50వేలు, పాక్షకంగా సష్టపోయిన వారికి 25వేల నష్టపరిహారం ఎవరి మధ్యవర్తిత్వం లేకుండా బాదితులకు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటి మేయర్, ఇక్కడున్న డిఆర్ఎస్ నాయకులు గుడిసె వాసులకు డబుల్ బెడ్రూమ్స్ ఇప్పిస్తామని మభ్యపెట్టి సంవత్సరాలు అవుతుందని గుర్తుచేశారు. డబుల్ బెడ్రూమ్స్ ఇచ్చే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని స్థలం ఉన్న వారికి ఇండ్లు కట్టుకోడానికి ఇస్తామన్న 5లక్షలు రూపాయలు కూడా మరుగున పడిందని తక్షణమే విడుదల చేయాలని హెచ్చరించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముసలి కన్నీరు కారుస్తూ గ్రుహలక్ష్మి పేరుతో ఇంటిని నిర్మించుకోడానికి 3లక్షలు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని కానీ ప్రజలు బిఆరెస్ నాయకులు ప్రభుత్వం చెప్పే మాటలు ప్రజలు నమ్మే పరిస్థితొలో లేరని అన్నారు. ఈ కార్యమ్రంలో వరంగల్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు, బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రధీప్‌రావు, డా.వన్నాల వెంకట రమణ. వరంగల్ జిల్లా ఉపాధ్యాక్షులు కనుకుంట్ల రంజిత్, జిల్లా కార్యదర్శి ముంద్రాతి వెంకలేశ్వర్లు, బిజెవైఎం రాష్ట్ర ఐటి సోషల్ మీడియా కన్వీనర్ అపురూప రజినీష్, జిల్లా బిజెవైఎం ఉపాధ్యాక్షులు లక్క శివ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్, డివిజన్ ఉపాధ్యాక్షులు దుస్సా శ్రీధర్, డివిజన్ కార్యదర్శి ఆకారపు శేఖర్, మడిపెల్లి నరేష్, రాయపురం సమ్మయ్య, జోగు రాజేంద్రప్రసాద్, జోగు మధుకుమార్, ఒడెల రమేశ్, ఇజ్జగిరి కుమార్, సిద్ద రాజు. మేడిశెట్టి మధు, 18వ డివిజన్ అధ్యక్షులు బొడ్డు రాకేవ్, 38వ డివిజన్ అధ్యక్షులు ఎల్లబోయిన చంద్రమోహన్, 32వ డివిజన్ అధ్యక్షులు ఒంటెల ప్రసాద్, 19వ డివిజన్ అధ్యక్షులు ఉపేందర్, తగరపు వీరస్వామి, వంగ సంపత్, కందకట్ల మల్లిఖార్జున్, కర్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 23:**

మండల కేంద్రంలోని ధామెర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి సోదరుని రిషిప్షన్ వేడుకలకు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష కుమార్ అతని కుమారుడు ఇంధ్రనీల్ మంగళవారం హజరై నూతన వధూవరులను ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ మారెపల్లి సధీర్ కుమార్, ఎంపిపి మేకల స్వప్న, మండల గ్రామ ప్రజాప్రతినిధులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సిఎంకప్ కబడ్డీ పోటీలకు ఎంపికైన వేలేరు క్రీడాకారులు

**వేలేరు ప్రభాతవార్త మే 23:**

హన్మకొండ జెఎన్ఎస్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి సింఎం కప్ క్రీడా పోటీలలో వేలేరు కబడ్డీ జట్టు ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై ఆడనున్నారు. వీరిలో సద్దాం హుస్సేన్ జెట్టి అరవింద్, ఇట్టబోయిన అభిరాం, అఖిల్ ఎంపికయ్యారు. ఈ సంధర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, వరంగల్ జడ్పి చైర్మన్ గండ్ర జ్యోతి జట్టు సభ్యులను అభినందించారు. తరువాత గెలిచిన క్రాడాకారులను రాష్ట్ర స్థాయిలో ఆడేందకు పంపించడం జరుగుందని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్, జిల్లా అధ్యక్షులు సారంగపాణి తెలిపారు.



## ఉద్యమకారునికి ఆర్థిక సహాయం అందించిన కార్పొరేటర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ మహానగరం పుప్పాలగుట్టకు చెందిన బిఆర్ఎస్ నాయకులు చాంద్‌బాయ్ నివాసముంటున్న గృహం మొన్నటి ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలుసుకున్న గ్రేటర్ వరంగల్ 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ దంపతులు ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్ నాయకులు అయిన చాంద్‌బాయ్ ఇంటికి స్వయంగా వెళ్లి ఆయనను పరామర్శించి 11వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి వారి ఆత్మీయతతో పాటు సేవా గుణాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా చాంద్‌బాక్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# నాడు జర్నలిస్టులకు మాట ఇచ్చా నేడు నెరవేర్చబోతున్నా

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ప్రతిష్టాత్మకంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్ దేశాయిపేటలో నిర్మిస్తున్న రెండు పడకల గదుల నిర్మాణ పనులను మంగళవారం తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ గత కొన్ని ఏండ్లుగా వేచి చూస్తున్న జర్నలిస్టుల స్వంత ఇంటి కల నిజం చేయాలి అని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి కేసిఆర్‌ను తాను అడిగినవ ఎంటనే జీవో ఇచ్చి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికి డబుల్ బెడ్‌రూమ్ కేటాయించడం జరుగుతుందని రాజకీయాలకు అతీతంగా పని చేసే వ్యక్తినని సామాన్య కుటుంబం నుండి ఎదిగిన వ్యక్తిగా అహర్నిషలు శ్రమిస్తూ అభివృద్ధి చేసుకుంటున్నాను. తాను నిఖార్సుగా పని చేస్తున్న ఒక్క గజం జాగా ఒక్క రూపాయి ఎవరిని ఆశించకుండా స్వశక్తితో బతుకుతున్నాడన్నారు. ఈ జర్నలిస్టు కాలనీని సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా రోడ్లు, విద్యుత్ సకల సౌకర్యాలతో పాటు పార్క్ కూడా ఏర్పాటు చేస్తున్నామని అలాగే జీవో 58, 59 ద్వారా నిరుపేద గుడిసెవాసులకు పట్టాలు కూడా అందిస్తున్నాం, అత్యంత నిరుపేద జర్నలిస్టుల ఉన్న ప్రాంతం ఈ తూర్పు నియోజకవర్గం అని తాను గత ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు వాగ్ధానం చేసానని నేడు ఆ మాగ నిలబెట్టుకోబుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. నిరుపేద ప్రజలకు ఈ ఏడాది రెండు వేల డబుల్‌బెడ్‌రూమ్, గృహలక్ష్మి ఇతర పథకాల ద్వారా లబ్ధిపొందేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజలను, జర్నలిస్టులకు కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నేను తీసుకున్నానని వారిపై మమకారం వారికి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని జర్నలిస్టులు అందరూ నేను చేసే అభివృద్ధి సంక్షేమాన్ని మీడియా ద్వారా వివరించాలని తప్పును తప్పుగా మంచిని మంచిగా వివరించే స్వేచ్ఛ జర్నలిస్టులకు ఉంది కాబట్టి అందరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడూ ఇది పూర్తిగా ఎమ్మెల్యే నరేందర్ విజయం అని సీఎం కేసిఆర్‌ను ఒప్పించి సొంతంగా జీవోను తెచ్చుకొని తూర్పు నియోజకవర్గ జర్నలిస్టుల కల సాకారం అవుతుందని నరేందర్ చొరవతో నిర్మించిన జర్నలిస్టు కాలనీ ఒక మోడల్‌గా నిలిచపోతుందని ఎమ్మెల్యే జర్నలిస్టుల మధ్య మంచి వాతావరణం ఉండడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులు అందరు నరేందర్‌కు సహకరించాలని మంచిని మంచిగా చెడును చెడుగా చూపే బాధ్యత మనపై ఉందని జర్నలిస్టుల కోసం నిర్మించి ఇవ్వనున్న ఈ రెండు పడకల గదులను చూసిన తర్వాత చాలా సంతృప్తి కలిగించిందని అన్నారు. అంతేకాకుండా సాహసోపేతమన ఈ పని పూర్తి చేసిన నరేందర్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ముఖ్యంగా వరంగల్ ప్రెస్ క్లబ్ కూడా ఎమ్మెల్యే నరేందర్ సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, తూర్పు ప్రింగ్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.





### సీఎం కేసిఆర్ సహకారంతో జర్నలిస్టులు స్వంత ఇంటి కల సాకారం

### ఎల్లప్పుడు మీపై మమకారం, మీకు సహకారం అందిస్తా

### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

# మహిళ సమ్మాన్‌సేవింగ్స్ ఖాతాలను సద్వినియోగం చేసుకోవాలి

## - తపాలశాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మూల రమాదేవి



**జనగామ టౌన్, మే23 ప్రభాతవార్త :** మహిళ సమ్మాన్‌సేవింగ్స్ ఖాతాలను సద్వినియోగం చేసుకోవాలని జనగామ తపాల శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మూల రమాదేవి సూచించారు. మంగళవారం జనగామ హెడ్‌పోస్టాఫీస్‌లో నిర్వహించిన సమావేశంలో రమాదేవి పాల్గొని మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం గత బడ్జెట్‌లో మహిళలకోసం ఆర్థిక శక్తిని కల్పించేందుకు వారిలో పొదుపును పెంచేందుకు గాను తపాలశాఖ ద్వారా మహిళ సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకాన్ని తీసుకవచ్చింద న్నారు. 18సంవత్సరాలు నిండిన మహిళలు అలాగే మైనర్ బాలికల పేరిట సంరక్షకులు ఈ ఖాతాను తెరిచే అవకాశం ఉందని, పొదుపు చేసిన మొత్తానికి 7.5శాతం వడ్డీ ఇస్తారన్నారు. ఈ ఖాతా తెరిచేందుకు గాను ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో దగ్గరలోని పోస్టాఫీస్ లేదా బ్రాంచ్ పోస్టాఫీస్‌లో ఎక్కడైనా ఖాతా తెరుచుకోవచ్చునని తెలిపారు. ఖాతా వ్యవధి రెండు సంవత్సరాలు మాత్రమే ఉంటుందని, ఇందులో కనిష్టముగా రూ.1000తో గరిష్టముగా రూ.2లక్షల వరకు జమ చేయవచ్చునన్నారు. జమ అయిన మొత్తంలో ఒక సంవత్సరం తరువాత 40శాతం వరకు పాక్షికముగా ఉపసంహరించుకునే సౌకర్యం ఉంటుందని, ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఆరునెలల తరువాత 5.5శాతం వడ్డీతో ఖాతాను ఎప్పుడైనా క్లోజ్ చేసుకునే వీలుంటుందని జనగామ హెడ్‌పోస్టాఫీస్‌లో నిర్వహించిన సమావేశంలో అసిస్టెంట్ పోస్టర్ సూపరింటెండెంట్ రమాదేవి తెలిపారు. ఈ ఖాతాను మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో జనగామ పోస్ట్‌మాస్టర్ బ్రహ్మేశ్వర్‌సింగ్, మేయిల్‌ఓవర్ సిస్ భిక్షపతి, వీరమల్లారెడ్డి, చేర్యాల, మద్దూరు, మర్రిముస్త్యాల తపాల సిబ్బంది పాల్గొన్నారు.

# జనగామ వార్త



# సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాము



**స్టేషన్‌ఘన్‌పూర్, మే23 ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్న సందర్భంగా జూనియర్‌పంచాయతీ కార్యదర్శుల స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు లకావత్ సంతోష్ ఆధ్వర్యంలో మంగళవారం చిల్పూర్, ఘన్‌పూర్, జఫర్‌గడ్, రఘునాథపల్లి మండలాలకు చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ముందుగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజయ్యను మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మూడేళ్లుగా జీపీ కార్యదర్శులుగా పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని తాము ఇటీవల నిరవదిక దీక్షలు చేయడం జరిగిందన్నారు. తమ ఇబ్బందులను గుర్తించిన సీఎం కేసీఆర్ తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రక్రియ ప్రారంబించాలని నిర్ణయించడం హర్షణీయం అన్నారు. సీఎంకు తాము ఎల్లప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో జీపీఎస్‌ల జనగామ జిల్లా అధ్యక్షుడు విజయ్, గౌరవ అధ్యక్షుడు శ్రీరంగారెడ్డి, జఫర్‌గడ్, చిల్పూర్, రఘునాథపల్లి అధ్యక్షులు రాజు, తిరుమల్, మహేష్, మూడు మండలాల క్లస్టర్ కోఆర్డినేటర్లు, జిల్లెల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్

## -ఎమ్మెల్యే డా.టి.రాజయ్య



**స్టేషన్‌ఘన్‌పూర్, మే23 ప్రభాతవార్త :** డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య దివ్యాంగుల రాష్ట్ర సహకార సంస్థ చైర్మన్ డాక్టర్ కె.వాసుదేవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం డీడబ్ల్యువో జయంతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ ఆనాడు వైద్యం అందుబాటులో లేక ఎస్సీ, ఎస్టీ మైనార్టీలలో ఎక్కువ శాతం దివ్యాంగులు ఉన్నారని అన్నారు. అవయవ లోపం ఉన్నవారు కాదని సాటి మనిషికి సాయం చేయలేని వాడు నిజమైన దివ్యాంగుడు అన్నారు. చదువుకు అంగవైకల్యం అడ్డురాదని పట్టుదలతో చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. అందుకు ఉదాహరణ అంగవైకల్యం కలిగి ఐఏఎస్‌లు అయినటువంటి హీరా సింకల్, టీనా దే బీలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 49మందికి ట్రైసైకిళ్లు పంపిణీ చేయడం జరిగిందని, అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ట్రైసైకిళ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రానున్న దళిత బంధులో ఎస్సీలలో ఉన్నటువంటి దివ్యాంగులకు ప్రాముఖ్యతనిచ్చి వారికి దళితబంధు అందేలా చూస్తానని తెలిపారు. సమాజంలోని దివ్యాంగుల పట్ల ప్రతీ ఒక్కరు ప్రేమను చూపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, సర్పంచ్ సురేష్‌కుమార్, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, సీడీపీవో ఫ్లోరెన్స్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# సుశ్రుత, దేవర్షలకు న్యాయం చేయాలి

**పాలకుర్తి, మే23 ప్రభాతవార్త :** ఘట్కేసర్‌లో హత్యచేయబడిన సుశ్రుత దేవర్షలకు న్యాయం చేయాలని కుల అసమానతుల నిర్మూలన పోరాట కమిటీ నాయకులు డిమాండ్‌చేశారు. మంగళవారం మండలంలోని గూడూరులో సుశ్రుత దేవార్ష్ సమాధుల వద్ద నివాళులర్పించారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సమాధి స్థలాన్ని స్మారక స్మృతివనంగా మార్చాలని డిమాండ్ చేశారు. నేర విచారణ చట్టం ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టులో చేసిన న్యాయపోరాటం సుశ్రుత దేవర్షలకు న్యాయం చేకూరుతుందని దళిత బాధితులు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత తల్లి కందిక కోమల సంఘం నాయకులు ప్రమోద్, లక్ష్మయ్య, రాజు, సరోజన, సాంబయ్య, మామిండ్ల రమేష్‌రాజా, చిన్న క్రాంతికిరణ్, బత్తుల విజయ, చక్రవర్తి, గోవిందు, మోహనకృష్ణ, మొగిలి, ప్రమోద్, ఎస్.లక్ష్మయ్య పాల్గొన్నారు.

# కళ్లాల్లో ఉన్న ప్రతీ వరిగింజను సేకరిస్తాం

## -అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్



**రఘునాథపల్లి, మే23 ప్రభాతవార్త :** రైతులు పండించిన ప్రతిగింజను సేకరిస్తామని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ రైస్‌మిల్లుల వద్ద ధాన్యం సేకరణను ఆయన పరిశీలించారు. మండలాల్లో సంబంధిత అధికారులో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఇప్పటికే కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. రైస్‌మిల్లులోకి ధాన్యంతో వచ్చిన లారీలు, ట్రాక్టర్లు తదితర వాహనాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని రైస్‌మిల్లర్లకుసూచించారు. అనంతరం రఘునాథపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు, మిల్లర్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే వాహనాల్లో తరలించాలని సూచించారు. అకాల వర్షాలు రానున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. తనిఖీల్లో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎం.రోజారాణి, రఘునాథపల్లి తహసీల్దార్ ఎండి.అన్వర్, డీటీలు శ్రీనివాస్, దేవా మిల్లర్లు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లగుట్టలో ఆత్మీయసమావేశ స్థలాన్ని పరిశీలించిన నాయకులు



**చిల్పూర్, మే23 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలంలో ఈనెల 26న జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు గాను పల్లగుట్ట గ్రామంలో సభాస్థలిని చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్‌పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో మండల ఇన్‌చార్జిలు ఆకుల కుమార్, పసునూరి మహేందర్‌రెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మేళనానికి వచ్చే మూడు నుంచి నాలుగు వేల మందికి ఎండతీవ్రత దృష్ట్యా టెంట్, తాగునీరు, సమృద్ధిగా భోజన సదుపాయం ఉండేవిధంగా కార్యకర్తలందరికి కావాల్సిన సదుపాయాలు కల్పించే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్‌నాయక్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి బాలరాజు, మండల ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు రత్నాకర్‌రెడినడ, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# తాళ్లపల్లి దేవిక-వాసు పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం




**జనగామ, మే23 ప్రభాతవార్త :** వాసవి వనిత క్లబ్ గ్రేటర్ జనగామ సభ్యులు తాళ్లపల్లి దేవిక-వాసు పెళ్లిరోజు సందర్భంగా రాజేశ్వరి వృద్ధాశ్రమంలో జనగామనందు వాసవి క్లబ్ గ్రేటర్ జనగామ అధ్యక్షులు గట్టు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇకముందు ఇటువంటి సేవా కార్యక్రమంలో వనిత క్లబ్ గ్రేటర్ జనగామ వారు ముందుంటారని ఆశిస్తూ వారిని అభినందించారు. కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు మాదంశెట్టి వరోధిని, ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి అనూజ, కోశాధికారి పులిగిల్ల నాగమణి, వాసవి వనిత క్లబ్‌గ్రేటర్ సభ్యులు, వాసవి క్లబ్ జనగామ కార్యదర్శి పులిగిల్లి సోమరాజు, సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంకేసీఆర్, మంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం

**పాలకుర్తి, మే23 ప్రభాతవార్త :** జీపీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్న సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మంగళ వారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా సంఘం మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు యుగంధర్, మహేష్ మాట్లాడుతూ గత మూడుసంవత్సరాలుగా జూనియర్ పంచాయతీ కార్యద ర్శులుగా పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని తాము ఇటీవల నిరాహార దీక్షలు చేయడం జరిగింద న్నారు. తమ ఇబ్బందులను గుర్తించిన సీఎం కేసీఆర్ తమను రెగ్యులరైజ్ చేయ డానికి ప్రక్రియ ప్రారంభించాలని నిర్ణయించడం హర్షణీయం అన్నారు. కార్యక్ర మంలో ఎంపీడీవో అశోక్‌కుమార్, పంచాయతీ కార్యద ర్శులు వెంక టేశ్వర చారి, మోహన్, ప్రియాంక, వెంకటేశ్, శ్రీకాంత్, రాజు, కవిత, రమ్య, యూసఫ్ ఖాన్, సంగీత



శిరీష, లింగయ్య, కిషోర్, సంగీత, సతీష్, సాంబ రాజు సారయ్య, విజయ్‌చంద్ర, శేఖర్, పరుశ రాములు, మహేందర్, విద్యా సాగర్, అనూష, రమేష్, లింగ య్య, గణేష్, కిషోర్, ఫీల్డ్ అసిస్టెంట్ పబ్బతికుమార్ పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ భాష అందరు నేర్చుకోవాలి




**స్టేషన్‌ఘన్‌పూర్, మే23 ప్రభాతవార్త :** ఇంగ్లీష్ భాష ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో అందరికి ఎంతో అవసరమైన భాష అని టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ రావు అన్నారు. మంగళవారం డివిజన్‌పరిదిలోని శివునిల్లి గ్రామ బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్‌యుటీఎఫ్ జగనామ జిల్లాఉపాధ్యక్షుడు మంగు జయప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జనగామ జిల్లా శాఖ, పూలే అధ్యయన వేదిక జనగామ సంయుక్తంగా నిర్వహించిన ఏడు రోజుల స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల ముగింపు సమావేశంలో చంద్రశేఖం రావు మాట్లాడారు. వారం రోజుల పాటు నిర్వహించిన ఈ తరగ తులలో విద్యార్థులు ప్రతిరోజు సుమారు 50మంది హాజరై సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. మంగు జయప్రకాష్ మాట్లాడుతూ రెండు సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయన్నారు. ఏడు రోజుల పాటు జరిగిన తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకు న్నారని భావి స్తున్నామన్నారు. కార్యక్ర మంలో ఆకుల శ్రీనివాస రావు, చిక్కుడు శ్రీనివాస్, తోట వెంకటేశ్వర్లు, గుండె కనకయ్య, ఆవుల అమర్‌నాథ్, త్రివిక్రమ్‌రావు, రషీద్, బేతి శ్రీధర్, తాళ్లపల్లి నీలకంఠం, గుగులోతు ఫకీర్ దాస్, రమేష్, కృష్ణమోహన్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## పూర్తయిన స్పెషల్ డ్రైవ్ పారిశుధ్య పనులు



**స్టేషన్‌ఘన్‌పూర్, మే23 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వారం రోజుల స్పెషల్‌డ్రైవ్ పారిశుధ్య పనులు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పలు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈమేరకు మంగళవారం తానేదార్‌పల్లి గ్రామంలో సర్పంచ్ గాదె చంద్రయ్య పల్లె ప్రకృతి వనంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ పనులలో భాగంగా అధికారులు, జీపీ కార్మికులు ఈ వారం రోజుల పాటు గ్రామంలోని మెయిన్‌రోడ్డుకు ఇరుపక్కల గల పిచ్చిమొక్కలను డోజర్‌తో తొలగించి శుభ్రం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గడ్డి మందుకొట్టడంతోపాటు మురికి కాలువలలో చెత్తాచెదారం తీసివేయడం జరిగిందని తెలిపారు. వాటర్ ట్యాంకులు బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేసి శ్మశాన వాటికలో సెగ్రిగేషన్ షెడ్డులో పారిశుధ్య పనులు చేపట్టారన్నారు. అధికారులు ఇంటింటికి తిరిగి ఇంకుడు గుంతలు నిర్మించుకోవలని గ్రామస్తులకు చెప్పారని తెలిపారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రమేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, వార్డుసభ్యులు దుంపల సురేష్, ఆకుల సంధ్యారాణి, కృష్ణంరాజు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**ఏటూర్‌నాగారం, మే 23, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడికి అందించాలంటూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుందు మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రజలందరికీ అవగాహన కోసం దేశ పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రంథాలను ఉచితంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, రాజశేఖర్, శరత్, ప్రవీణ్, సాయి, తరుణ్, నరేందర్, ఎల్లేష్, కిషోర్, బీఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

**ఏటూర్‌నాగారం, మే 23, ప్రభాతవార్త:**



ఏటూర్‌నాగారం, కన్నాయి గూడెం జీపీ జూనియర్ కార్యదర్శులు స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాబి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరిస్తూ తీసుకున్న నిర్ణయంతో హర్షం వ్యక్త చేస్తూ సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏటూరు నాగారం,కన్నాయిగూడెం జీపీ జూనియర్ కార్యదర్శులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## ఓటరునమోదు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి





**స్టేషన్‌ఘన్‌పూర్, మే23 ప్రభాతవార్త :** స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో ఆర్డీవో కృష్ణవేణి ఓటరు నమోదుపై నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లతో బూత్‌లెవల్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో మంగళ వారం సమావేశం నిర్వహించారు. ఓటరులో తొలగింపులు, చేర్పులు, మార్పుల ప్రక్రియ ఎలాంటి అవకతవకలు లేకుండా సక్రమంగా జరగాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి ఎలాంటి సమాచారమైనా వెంటనే అందివ్వాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు ఎల్.పూల్‌సింగ్ చౌహాన్, రజనీ, విమల రామన్, నాయబ్ తహసీల్దార్లు రామారావు, రాజు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ రాజనర్సయ్య, ఆర్ఐ రవీందర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రాబోయే హరితహారానికి మొక్కలు సిద్ధం చేయాలి

**రఘునాథపల్లి, మే23 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమానికి వివిధ రకాల మొక్కలను సిద్ధం చేయాలని డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని ఫతేషాపూర్, మాదారం, ఖిలాషాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమం వరకు మొక్కలుపెరిగే విధంగా వాటికి ఎరువులు వంటి వాటి విషయంలో అధికారులు చొరవ చూపాలని ఆయన సూచించారు. నర్సరీలో పెరుగుతున్న మొక్కలను చూసి నిర్వహణపట్ల ఆయన సంతృప్తి వ్యక్తంచేశారు. ఆయనతోపాటు పంచాయతీ కార్యదర్శి కె.జ్యోతి, ఈజీఎస్ ఈసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన డీఎస్పీ

*భూపాలపల్లి, మే23, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పలు విత్తన, ఎరువుల దుకాణాలను డీఎస్పీ రాములు, సీఐ రాంనర్సింహారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పట్టణంలోని ఐదు దుకాణాలను తనిఖీ చేసి నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా రైతులకు నాణ్యత కలిగిన విత్తనాలు, ఎరువులను సరఫరా చేయాలని తప్పనిసరిగా బిల్లులను ఇవ్వాలని ఆదేశించారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి సతీష్, ఏఏఓ పోలు ప్రవీణ్ పాల్గొన్నారు.

## సీఐటియు రాష్ట్ర కమిటీలో పలువురికి స్థానం

*భూపాలపల్లి, మే23, ప్రభాతవార్త*

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) 16వ రాష్ట్ర మహాసభలు రెండు రోజుల పాటు గోదావరిఖనిలో నిర్వహించారు. ఈ మహాసభలలో రాష్ట్ర కమిటీ గౌరవ అద్యక్షులుగా పి రాజారావు, అద్యక్షులుగా టి రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంద నరసింహారావు ఎంపికయ్యారు. భూపాలపల్లి ఏరియా నుండి కంపేటి రాజయ్యను రాష్ట్ర ఉపాద్యక్షులుగా, ఆఫీస్ బేరర్‌గా పోతుగంటి స్వేత, రాష్ట్ర కమిటి సభ్యులుగా తోగరి శ్రీనివాస్, ఏసుబాబు, కెంచ రాము, ఉమలకు చోటు లభించింది.

## కలెక్టరేట్ ముట్టడి

*భూపాలపల్లి, మే23, ప్రభాతవార్త*



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ విఓఏలు మంగళవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంను చేపట్టారు. ముందుగా కలెక్టరెట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, చంద్రశేఖర్, సునిత, అవినాష్, శ్రీమాన్, సంపత్, సరిత, స్వప్న, భవాని, నిర్మల, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారయత్నం కేసులో నిందితునికి మూడేళ్ల జైలు

*భూపాలపల్లి, మే23, ప్రభాతవార్త*

అత్యాచారం కేసులో నిందితునికి మూడేళ్ల జైలు, 20 వేల జరిమానా విదిస్తూ స్పెషల్ ఫోక్సో కోర్టు జడ్జి పి నారాయణబాబు మంగళవారం తీర్పు వెలువడించారు. భూపాలపల్లి మండలంలోని ఓ గ్రామంలో 2019 అక్టోబర్11న 7 ఏళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన యువకుడు అత్యాచార యత్నం చేయగా తల్లిదండ్రులు భూపాలపల్లి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ అభినవ్ కేసు నమోదు చేసి విచారణ జరిపి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ మేరకు జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి మంగళవారం తీర్పు వెలువరించారు. ఈ కేసులో సమర్ధవంతంగా వాదనలు వినిపించిన పిపి శివరాజు కోర్టు నందు విచారణ సరిగ్గా జరగటానికి సాక్షులను సమయానికి కోర్టులో హాజరు పరిచే విషయంలో సాక్ష్యం చెప్పే విధంగా చర్యలు తీసుకున్న సీఐ రాంనర్సింహారెడ్డి, కోర్టు కానిస్టేబుల్ కళ్యాణి, హోంగార్డు శంకర్‌లను భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అభినందించారు.

## ఇంటింటికి సంక్షేమ పథకాలు అందివ్వడం ప్రభుత్వ లక్ష్యం

### కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అరూరి

*మామునూర్ ప్రభాతవార్త మే 23:*

ఇంటింటికి ప్రభుత్వ పథకాలు అందివ్వడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు నడుస్తుందని వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, వర్ధన్న పేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. కాజీపేట మండలానికి చెందిన 44, 45 డివిజన్ల పరిధిలోని కడిపికొండ, కుమ్మరిగూడేం, రాంపేట గ్రామాలకు చెందిన 6 గురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 6 లక్షల 696 రూపాయల విలవగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కావొద్దనే సీఎం కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. దేశంలో కల్యాణలక్ష్మి పథకం కింద రూ.లక్ష 116 ఇస్తున్న ఏకైక రాష్టం తెలంగాణరాష్ట్రం మాత్రమే అని అన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేల ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, కాజిపేట దర్గా సోసైటి పిఎసిస్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, వైస్ చైర్మన్ మాదాసి బాబు, మాజీ కార్పొరేటర్ శ్రీలేఖ, డివిజన్ అధక్షులు రమేష్, జైపాల్ రెడ్డి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కెటాయించాలి

*గార్ల, మే23 ప్రభాతవార్త:*

జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలను కెటాయించి పక్కాఇండ్లు నిర్మించి ఇవ్వాలని మండల కాంగ్రేస్ పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మండల పార్టి కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం చేసిన ఉద్యమంలో జర్నలిస్టులు ప్రముఖపాత్ర పోషించారన్నారు. ఖమ్మంజిల్లాలో 23ఎకరాలను జర్నలిస్టుల కోసం కెటాయించి పక్కా ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నారని సూచించారు. అదేరీతిలో మహబూబాబాద్ జిల్లాలో కూడ జర్నలిస్టులందరికి ప్రభుత్వం ఇండ్లకోసం స్థలాన్ని కెటాయించి పక్కా ఇండ్ల నిర్మాణం చేపట్టి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజిఎంపిపి, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, ఎంపిటిసి2 పసుపులేటి సుజాత రామారావు, స్త్రీశక్తి జాతీయ అవార్డు గ్రహిత కాంగ్రేస్‌పార్టి నాయకురాలు శంషాద్‌బేగం, నాయకులు నానిగౌడ్, బపాన్‌పల్లి సుందర్, భావ్‌సంగ్, భీముడునాయక్, గుగులోత్ హరి, పల్లా నర్సయ్య, దీకొండరాము, అస్మత్, తదితరులున్నారు.

## బొడ్రాయిదాతకు కాంగ్రెస్ సన్మానం

*కురవి, మే23, ప్రభాతవార్త*



జూన్ నెలలో జరిగే బొడ్రాయి ప్రతిష్టకు తన సొంత ఖర్చులతో ఏర్పాట్లు చేస్తానని ప్రకటించిన బుక్క స్వాతివీరన్నలను మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షుడు చిన్నం గణేష్, బెడద విశ్వనాథం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంగడి నర్సయ్య, విద్యాకమిటీ చైర్మన్ మిర్యాల లక్ష్మయ్య, తరాల వీరభద్రం, వీరన్న, కత్తి వెంకన్న, ఆనందం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**-సిపిఐ ఆధ్వర్యంలో వీరన్నకు సన్మానం:**కురవి గ్రామ బొడ్రాయి పునప్రతిష్టాపన నిర్మాణ కార్యక్రమాన్ని బుక్కవీరన్న దంపతులు సొంత ఖర్చులతో చేపట్టగా మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. మీరు చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి తమ వంతు కృషి అందిస్తామని అన్నారు. సన్మానించిన వారిలో నల్లు సుధాకర్‌రెడ్డి, కరణం రాజన్న, బుడమ వెంకన్న, సారయ్య, వెంకన్నలు ఉన్నారు.

## కులవృత్తులను ఆర్థికంగా ఆదుకోవాలి

*గార్ల, మే23 ప్రభాతవార్త:*



రాష్ట్రంలో బిఆర్ఎస్‌పార్టి అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్లు కావస్తున్నా కులవృత్తులకు నిధులు కెటాయించి అదుకుంటామని కాలం గడుపకుండా ఆర్థికంగా అదుకోవాలని ఎంఎస్ఎస్ గౌరవ అద్యక్షులు జంపాల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగలి సంక్షేమ సేవాసంఘం మండల మహసభను మండల పరిధి మర్రిగూడెం వేటవెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నాయిబ్రాహ్మణులకు వృత్తిపరంగా అభివృద్ధి నిధులు కెటాయిస్తామని ప్రకటిస్తు నిధులు విడుదల చేయకుండా తొమ్మిదేండ్లు కావస్తుందన్నారు. నాయిబ్రాహ్మణ, రజకుల అభివృద్ధికి చెరో 5వంద కోట్లు కెటాయిస్తున్నట్లు ప్రకటించి ముఖ్యమంత్రి కెసిఆర్ 33కోట్లు కెటాయించడం మరిదారుణమన్నారు. ప్రస్తుతం కులవృత్తులదారులకు ఒక్కోక్కరికి లక్షరూపాయలు నిధులు ఇస్తామని అనడం మరోసారి మోసంచేయడమేనని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు విడుదల చేసి కులవృత్తులను ఆర్థికంగా ఆదుకోవాలని లేనియెడలా రానున్న రోజులలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పనున్నట్లు హెచ్చరించారు. అనంతరం మంగళి సంక్షేమ సేవాసంఘం మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం మండల అద్యక్షులుగా జంపాల సతీష్, ఉపాద్యక్షులుగా ఎల్లంకీ వీరబాబు, ప్రధానకార్యదర్శిగా మేడుపల్లి సైదులు, సహాయ కార్యదర్శిగా ఎల్లంకీ సాయికుమార్, కోశాధికారిగా మంగళగిరి మాధవరావు, వీరితో పాటు 13మందికార్యవర్గసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం నూతన కమిటి సభ్యులు, సంఘం సభ్యులు, తదితరులున్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి

*గార్ల, మే23 ప్రభాతవార్త:*

మండల పరిధి పెద్దకిష్టాపురం పంచాయితీ అంజనాపురం గ్రామంలో గత నాలుగు రోజులుగా మంచినీరు అందక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని వెంటనే తాగునీరు సరఫరా చేయాలని బిఆర్ఎస్ యూత్‌వైస్ ప్రసిడెంట్, సేవాలాల్ యువజన అద్యక్షులు సాయికుమార్ సంబందిత అధికారులను డిమాండ్ చేశారు. తాగునీరు అందించాలని ఖాళీబిందెతో గ్రామస్తులతో కలిసి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు తాగునీరు సరఫరా చేయాలని పంచాయితీ, సంబందిత మండల అధికారులకు సమస్యను విన్నవించినా పట్టించుకోవడం లేదని, గత నాలుగు రోజులుగా నీరందక గ్రామస్తులు అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఒకవైపు ఎండకాలం మండుటెండలు ఉండగా మరోవైపు నీటి సరఫరా లేకపోవడంతో ముసలి, ముతక నీరు తెచ్చుకోవడంలో ఆరోగ్యం సహకరించక నీరందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి గ్రామంలో తాగునీరు అందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులున్నారు.

## కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యాబోధన

### - విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ అనుదీప్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 23 - ప్రభాతవార్త:*

కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యాబోధన జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్‌లో ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరంలో మంచి మార్కులు సాధించిన ఏడుగురు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ఐదుమంది విద్యార్థులు వారి తల్లిదండ్రులను అభినందించారు. కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పై చదువుల పట్ల వారి ఆసక్తిని అడిగి తెలుసుకున్నారు. విద్య మాత్రమే మనిషిని ఉన్నత శిఖరాలకు చేర్చగలదని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా మొక్కవోని దీక్షతో ఉన్నత చదువులు అభ్యసించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ సులోచనారాణి పాల్గొన్నారు.

# గుడిసెవాసులకు అండగా కాంగ్రెస్ పార్టీ

మహబూబాబాద్, మే23, ప్రభాతవార్త

గుడిసెవాసులకు కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆల్ ఇండియా కాంగ్రెస్‌పార్టీ ఆదివాసి వైస్‌చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ అన్నారు. మంగళవారం గుడిసెవాసులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పేదవానికి ఇంటిస్థలం ఉండే హక్కు ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం 58జివో ప్రకారం ప్రతి పేదవానికి 120గజాల స్థలం ఇవ్వాల్సి ఉంది. అలాకాకుండా గత రెండు రోజుల క్రితం నిరుపేదలు స్థానిక కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో సర్వే నెంబర్ 255లో దాదాపు 2వేల మంది గుడిసెలు వేసుకుంటే పోలీస్ యంత్రాంగం, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది గుడిసెలను తొలగిస్తూ మహిళలు అని చూడకుండా విచక్షణరహితంగా కొట్టారని కొంతమంది పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పిని కోరుతున్నామన్నారు. గుడిసెవాసులపై దాడులు చేయించింది బిఆర్ఎస్ పార్టీ నాయకులే అన్నారు. గుడిసెల పక్కన ఉన్న స్థలంలో గతంలో చుట్టూ ప్రహరితో దాదాపు 15ఏకరాల విస్తీర్ణంలో గోడకడుతుంటే



అధికారులు ఇది కనిపించలేదా అని ద్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీకి కొమ్ముకాస్తున్న కొంతమంది అధికారులకు వచ్చే ఆరు నెలల తర్వాత కాంగ్రెస్‌పార్టీ వస్తుందని అప్పుడు వడ్డీతో చెల్లిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎంపి మాలోతు కవితలు వందల ఏకరాల ప్రభుత్వ భూమిని భూకబ్జా చేసి బినామిపేర్ల మీద పట్టాలు చేయించుకుంటే అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. బీదవానికి ఒక న్యాయం, ఉన్నోడికి ఒక న్యాయమా అని ప్రశ్నించారు. కాలనీవాసులకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా పోరాటం ఆపకూడదని, మీకు అండగా కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడు ఉంటుందని హామి ఇచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం జివో నెంబర్ 58ప్రకారం ప్రతి ఒక్కరికి 120గజాల స్థలం ఇచ్చి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రజలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంలో 21 ఆర్టికల్ ప్రకారం ప్రతి ఒక్కరు జీవించే హక్కు ఉందన్నారు. వచ్చే ఆరునెలల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని అప్పుడు ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5లక్షలు ఇస్తామన్నారు. అక్రమాలకు పాల్పడ్డ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ రాబోయే రోజుల్లో జైలుకు వెళ్లడం ఖాయం అని జోస్యం చెప్పారు. గుడిసెవాసులకు అండగా ఉంటున్న సిపియం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న, రాష్ట్ర ఎస్టిసెల్ ప్రధాన కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు యాకుబ్‌నాయక్, ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, బుడుగుల లక్ష్మణ్, గుడిసెవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలి




మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే23, ప్రభాతవార్త

ఐకెపి, వివోఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐకెపి వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, అభయ హస్తం డబ్బులు చెల్లించాలని తదితర డిమాండ్‌లు నెరవేర్చేవరకు సమ్మె ఆగదని అన్నారు. గత 37రోజులుగా తీవ్రమైన ఎండలో నిరసన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. సమస్యలు పరిష్కరించని యెడల సెర్ఫ్‌కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, కృష్ణవేణి, పురుషోత్తం, లలిత, రోజా, వసంత, శ్రీను, హన్మంతు, మంజుల, శ్రీలత, సతీష్, దుర్గారావు, శ్రీనివాసరావు, బత్తుల వెంకన్న, హేమ వెంకన్న, రాజేష్, విక్రమ్, వినయ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీట



మరిపెడ, మే23, ప్రభాతవార్త

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామపంచాయతీల అభివృద్ధికి ఎనలేని కృషిచేస్తున్నారని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో సిఎం కేసీఆర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ ఆమోదం తెలుపడంతో జిల్లా బాధ్యులు నరేష్, మండల అధ్యక్షుడు దొంతు లెనిన్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి అరుణ మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ జెపిఎస్‌ల కష్టాలను తెలుసుకొని పర్మినెంట్ చేస్తున్నందున వారి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి సంపూర్ణ అభివృద్ధికి జెపిఎస్‌లు మరింత కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రామోజి, సోమేశ్వరి, లావణ్య, ప్రణయ్, రవి, కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల ఆనందవేళ



మహబూబాబాద్ రూరల్, మే23, ప్రభాతవార్త

గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రతి గ్రామానికి ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను ఓట్‌సోర్సింగ్ ప్రతిపాదికన నియమించింది. అయితే ఆ సమయంలో మూడు సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ చేసి పూర్తిస్థాయి ఉద్యోగులుగా నియమిస్తామని హామి ఇవ్వగా ఇచ్చిన హామిని ప్రభుత్వం అమలు చేయకపోవడంతో గత కొద్దిరోజుల క్రితం గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులు ఆందోళన చెపట్టారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జూనియర్ కార్యదర్శుల సర్వీసు క్రమబద్ధీకరణ చేస్తామని దీనికి సంబందించిన విదివిధానాలు ఖరారు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో మంగళవారం గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుండి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుందర్‌నాయక్, శ్రీనివాస్, నరేష్, సురేష్, వెంకటేష్, ఉమారాణి, పార్వతి, లక్ష్మణ్, జగన్, మహేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలపై సమరశీలంగా పోరాడాలి



కురవి, మే23, ప్రభాతవార్త

ప్రజాసమస్యలపై సమరశీలంగా పోరాడాలని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు. మంగళవారం ఎస్‌కె. మల్సూర్ అధ్యక్షతన జరిగిన మండలకమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అర్హులైన వారికి పెన్షన్, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు, దళితబంధు, గిరిజనబంధులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి మల్లేటి కోటయ్య, నల్లపు సుధాకర్, ఎస్‌డి ఖాజా, పిట్టల వెంకన్న, జక్కుల మల్లయ్య, పోతిగంటి మల్లయ్య, కట్ల కృష్ణయ్య, తిరుపతి, కృష్ణ, రాములు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, మే23, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోళ్ల నిర్వహణ వేగవంతంగా చేపట్టాలని కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టిపరిస్థితుల్లో కేంద్రాలల్లో ఉండనీయరాదని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ధాన్యం తరలింపుకు లారీల లభ్యత కష్టతరంగా ఉన్నందున ఖమ్మం, వరంగల్ నుండి తెప్పించాల్సి వస్తుందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేపట్టేందుకు అందుబాటులో ఉన్న వాహనాలను వినియోగించాలన్నారు. ఎమైనా సమస్యలుంటే కలెక్టర్ కార్యాలయం కంట్రోల్ రూమ్‌నెంబర్ 7995074803కు కాల్‌చేసి తెలియజేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఆరుగాలం రైతన్నలు కష్టించి పండించిన ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించామన్నారు. ధాన్యం కొనుగోళ్లను ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షిస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు మద్దతుధర ఇస్తూ ఆన్‌లైన్ ఎంట్రీని వేగవంతంగా చేపట్టాలని ఆదేశించామన్నారు.

## రిజిస్ట్రేషన్ పత్రాలు లేనివారికి ఇంటి నెంబర్లు ఇస్తాం

మహబూబాబాద్, మే23, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని 2020కంటే ముందుగా నిర్మాణాలు చేపట్టి ఉంటున్న వారికి రిజిస్ట్రేషన్ పత్రాలు లేకున్నా ఆస్థిపన్ను వసూలు చేయు నిమిత్తం హోల్డర్‌నెమ్ కేటాయించుటకు నిర్ణయించనైనదని మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా నిర్మాణాలు చేపట్టి రిజిస్ట్రేషన్ పత్రాలు లేనివారికి హోల్డర్ ఇంటినెంబర్ ఇప్పిస్తామని ప్రచారం చేస్తూ కొంతమంది వ్యక్తులు డబ్బులు వసూలు చేస్తున్నారని ఇది తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రజలు మధ్యదళారుల చేతిలో మోసపోవద్దని, ఎవరికి కూడా డబ్బులు ఇవ్వకూడదని, ప్రజలు స్వయంగా సెల్ఫ్ అసిస్‌మెంట్ పద్ధతిలో ఇంటి నెంబర్ పొందాలని కమీషనర్ తెలిపారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే23, ప్రభాతవార్త

జూన్ 5,6తేదీలలో ఖమ్మంలో జరిగే పివైఎల్ 2వ మహాసభలను జయప్రదం చేయాలని పివైఎల్ జిల్లా నాయకులు బట్టు చైతన్య కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కూడా నీళ్లు, నియామకాలు, నిధులు అనే నినాదంతో గాలిలో మేడలు కడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కట్ల నాగరాజు, మాలోతు శ్రీను, సోమయ్య, వెంకన్న, ఉపేందర్, దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

మరిపెడ, మే23, ప్రభాతవార్త

మరిపెడ మున్సిపాలిటీకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ, బికాం(సిఏ) ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్‌లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.ప్రేమలత మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఇంటర్ పాసైన విద్యార్ధిని, విద్యార్థులు ఆన్‌లైన్ దోస్త్ ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరిపెడను ఎంపిక చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం, కెరియర్ గైడెన్స్, ఈడిసి ద్వారా విద్యార్థి విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై అదునాతనమైన కంప్యూటర్‌లాబ్, డిజిటల్ బోధన, అనుభవజ్ఞులు, నిపుణులైన అద్యాపకులచే విద్యాబోధన ఉంటుందన్నారు.

# డోర్నకల్‌లో ఓటు అడిగే హక్కు నాకే ఉంది

**-ఎమ్మెల్యే రెడ్యానాయక్**

*దంతాలపల్లి, మే23, (ప్రభాతవార్త*



డోర్నకల్ నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు నాకే ఉందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్‌రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని గున్నెపెల్లి, కుమ్మరికుంట్ల, లక్ష్మీపురం గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులను ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రూ. 190కోట్లతో గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించా మన్నారు. ముఖ్యంగా దంతాలపల్లి మండలంలో ఇటీవల కుమ్మరికుంట్ల నుండి పడమటిగూడెం వెళ్లే ప్రధాన రహదారికి రోడ్డు కల్పించడం జరిగిందన్నారు. రేపోనిలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మారుమూల గ్రామాలు, తండాలకు విద్యా, వైద్యం, రోడ్డు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. సిఎం కేసిఆర్ పేదల పక్షపాతి అని అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడన్నారు. రాబోయే ఎన్నికల్లో సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని అగ్రస్థానంలో నిలుపుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్‌చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిపి ఒల్లాద్రి ఉమామల్లారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు వేణు, మార్కెట్ డైరెక్టర్ కిషోర్, ఎంపిడివో విజయలక్ష్మి, కోపరేటివ్ చైర్మన్ సంపెట రాము, ఒడిసిఎంఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

# మేధోశక్తిని మేల్కొల్పేందుకే క్విజ్ పోటీలు

*తొర్రూరు రూరల్, మే23, (ప్రభాతవార్త*



హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో యువతలో మేధోశక్తిని మేల్కొల్పేందుకు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో జూన్ 2న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను విజయవంతం చేయాలని మాజీ టిపిసిసి సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు తెలిపారు. మంగళవారం సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత మేథో సామర్థ్యాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించడం, జనరల్ నాలేడ్జిని మెరుగు పరుచుకునే విధంగా చేయడం, తెలంగాణ చరిత్ర, తెలంగాణ ఉద్యమం వంటి వాటిపై అవగాహన కలిగిఉండేలా ప్రోత్సహించడం కోసం క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్విజ్‌పోటీలలో పాల్గొనే వారు 7661899899 నెంబర్‌కు మిస్డ్‌కాల్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. జూన్ 2న పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో మొదటి బహుమతి లాప్‌టాప్, ద్వితీయ బహుమతి స్మార్ట్‌ఫోన్, మూడవ బహుమతి ట్యాబ్‌తోపాటు ప్రోత్సహక బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. 16నుండి 35ఏళ్ల మధ్య వయసు ఉన్న యువతీయువకులు పోటీల్లో పాల్గొనవచ్చని, జూన్ 1న రిజిస్ట్రేషన్‌కు చివరి తేది అని తెలిపారు. సందేహాల నివృత్తి కోసం 8142903456, 8142803456 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కందాడి అచ్చిరెడ్డి, కోటగిరి సుదర్శన్, నలమాస సమ్మయ్య, దీకొండ శ్రీనివాస్, తాళ్లపల్లి బిక్షంగౌడ్, బచ్చలి లక్ష్మణ్, జూకంటి వెంకన్న, రాయిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకోరులను జైలుకు పంపించడం హర్షనీయం

*తొర్రూరు రూరల్, మే23, (ప్రభాతవార్త*

పైసా పైసా కూడబెట్టి జాగ కొన్న పేదలను బెదిరించి ఆక్రమించేందుకు యత్నించిన కబ్జాకోరులను జిల్లా ఎస్పి జైలుకు పంపించడం హర్షనీయం అని బాధితులు ఆసం చంద్రమౌళి, ఆసం సుదర్శనాచారి, ఆసం బ్రహ్మచారి, ముత్తోజు రమేష్‌లు అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలోని వెలికట్ట శివారు పాలకేంద్రం సమీపంలో కొనుగోలు చేసిన భూములను కబ్జాచేసేందుకు విఫలయత్నం చేసిన పలువురిని ఎస్పి జైలుకు పంపించారన్నారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామానికి చెందిన ఆసం చిలుకమ్మ 2010ఫిబ్రవరిలో పాలకేంద్రం సమీపంలో 156సర్వేనెంబర్‌లో 306 గజాల భూమిని మిరియాల నరేందర్‌రెడ్డి వద్ద కొనుగోలు చేశారు. చిలుకమ్మ కొనుగోలు చేసిన భూమి సర్వేనెంబర్ మార్చి ధరణిలో బననబోయిన వెంకన్న అక్రమంగా పట్టాచేయించు కున్నాడు. దాన్ని ఇతరులకు దొంగసర్వే నెంబర్‌తో విక్రయించాడు. విషయం తెలుసుకున్న చిలుకమ్మ అట్టిభూమిలో గదిని నిర్మించు కుంది. వెంకన్న ఆ నిర్మాణాన్ని కూల్చి భూమిని ఆక్రమించుకోసాగాడు. దీంతో ఆమె జిల్లాఎస్పిని ఆశ్రయించింది. సమస్య తెలుసుకున్న ఎస్పి స్థానిక ఎస్సై గండ్రాతి సతీష్‌తో విచారణ జరిపించి బననబోయిన వెంకన్న, వనన మధులను నిందితులుగా తేల్చి వారిపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనలో ఎస్పి బాధితులవైపు నిలబడి న్యాయం చేసినందుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

*జమ్మికుంట, (ప్రభాత వార్త:*

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో పేద ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపుతున్నారని ఆయన అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, దేశిని సదానందం, ఎలగందుల శ్రీహరి, డాక్టర్స్ సన జవేరియా, సందీప్, రత్నాకర్, శంకర్ రెడ్డి, ఏఎన్ఎం వాణిశ్రీ, కవిత, ఆశ వర్కర్లు, సిఎల్ఆర్‌పి మంజుల, ఆర్‌పి జేరిపోతుల సృజన, అంగన్‌వాడీ టీచర్స్ రమాదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఆయుర్వేద ఆసుపత్రి భూమిపూజ

*తొర్రూరు రూరల్, మే23, (ప్రభాతవార్త*



డివిజన్‌కేంద్రంలోని ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణానికి మంగళవారం ఎంపిపి అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి దయాకర్‌రావు సహకారంతో ఆయుర్వేద ఆసుపత్రికి రూ.20వేల నిధులు మంజూరు చేశారని అట్టినిధులతో నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. వైద్యుని గది, వెచిఉండు గది, డిస్పెన్సరి టాయిలెట్స్ నిర్మాణ పనులుచేపట్టి త్వరలోనే పూర్తిచేసి మంత్రి దయాకర్‌రావు చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక వైద్యురాలు నిరంజని జకోటియా, పిహెచ్‌సి వైద్యురాలు మిరాజ్, ఎజిపి ప్రవీణ్‌రాజు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## 26న అంగడి వేలం

*తొర్రూరు రూరల్, మే23, (ప్రభాతవార్త*

ఈ నెల 26న పశువులు, మేకల, గొర్రెల అంగడిని వేలం వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య, కమీషనర్ సింగారపు కుమార్‌లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల టెండరు దారులు పశువులకు 5లక్షల డిడి, మేకల,గొర్రెలకు 5లక్షల డిడిని ఏదైనా బ్యాంక్ నుండి మున్సిపల్ కమీషనర్ తొర్రూరు పేరుతో తీసి ఈ నెల 25 సాయంత్రం 5గంటల లోపు మున్సిపాలిటి కార్యాలయంలో అందజేయాలన్నారు. పూర్తి వివరాలకు మున్సిపాలిటి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## జేపిఎస్‌ల ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*మల్యాల, (ప్రభాత వార్త:*



జూనియర్ కాంట్రాక్ట్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి ఆదుకుంటామని సిఎం కేసీఆర్ ప్రకటించడంతో మల్యాల మండలం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల పంచాయతీ కార్యదర్శులు అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం సిఎం కేసీఆర్ చిత్రపటంకు పాలాభిషేకం నిర్వహించారు. న్యాయమైన తమ డిమాండ్లకు సిఎం సహృదయంతో జేపిఎస్ బాధలను అర్థం చేసుకుని తమను రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఎంపిడివో వెంకటేశం, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, ఎంపివో వాసవి లను కూడా వారు కలిసి కార్యదర్శుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*జమ్మికుంట, (ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ భోగం సుగుణ తండ్రి జక్కే రాజయ్య ( మాజీ వార్డు మెంబర్ ) మృతి చెందగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# చల్లని నీళ్లు ఇచ్చి.. పలువురి దాహం తీర్చి..

## పాన్‌షాప్ యజమాని సమాజికసేవ

గూడూరు, మే 23, ప్రభాతవార్త

ప్రతి నిత్యం తన వ్యాపారం చూసుకుంటూనే మరోవైపు ఈ వేసవిలో పలువురి దాహార్తిని తీరుస్తూ తన సేవా గుణాన్ని చాటుకుంటున్నాడు గూడూరుకు చెందిన ఓ పాన్‌షాప్ వ్యాపారి. సహజంగానే తమ వ్యాపార వ్యవహారాల్లో పడి ఇతర వ్యాపకాల వైపు ధృష్టి సారించి తమ సేవలందించే వ్యాపారులు చాలా అరుదుగా మనకు కనిపిస్తుంటారు. చేసేది పాన్‌షాప్ వ్యాపారమే అయినా క్షణం తీరిక లేకుండా పాన్‌లు కట్టడంలో నిమఘ్నమయే ్య ఈ యువ వ్యాపారి సేవా కార్యక్రమం వైపు కూడా ధృష్టి సారించి గత కొన్ని సంవత్సరాలుగా వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీరే ్చందుకు చల్లని మంచినీళ్లు ఏర్పాటు చేస్తున్నాడు. ఆ వివరాలేమిటో ఇప్పుడు చూద్దాం....మండలంలోని గాజులగట్టు గ్రామానికి చెందిన కుండె సుధీర్ అనే యువకుడు



గత కొన్ని సంవత్సరాలుగా గూడూరులోని బస్టాండ్ సెంటర్‌కు సమీపంలో పాన్‌షాప్ నిర్వహిస్తున్నాడు. అతను కట్టే పాన్‌లు అంటే తెగ ఇష్టపడే వినియోగదారులు ప్రతి నిత్యం వందల సంఖ్యలో అతని వద్దకు వెళ్లి పాన్‌లు కట్టించుకొని సేవిస్తూ ఆనందిస్తుంటారు. అయితే ఇలా పాన్ వ్యాపారంతో క్షణం తీరిక లేకుండా బిజీగా ఉండే సుధీర్ వేసవిలో స్వచ్ఛందంగా పలవురికి తన వంతు సాయమందిస్తున్నాడు. తన పాన్ డబ్బా పక్కనే ఒక వాటర్ కూలర్ ఏర్పాటు చేసి చల్లటి మినరల్ వాటర్ ఉచితంగా అందజేస్తున్నాడు. అతని వద్దకు పాన్, సిగరేట్ కొరకు వచ్చే వారే కాకుండా పలువురు బాటసారులు కూడా ఇక్కడికి వచ్చి తమ దాహార్తి తీర్చుకుంటారు. మరో విశేషమేమిటంటే కేవలం పగటిపూటనే కాకుండా పాన్‌షాప్ మూసి ఉండే రాత్రి వేళల్లో కూడా కూలర్‌లో మంచినీళ్లు అందుబాటులో ఉంటాయి. దాహం వేసిన వారు నేరుగా కూలర్‌లో నీళ్లు బాటిల్స్‌లో పోసుకొని తాగి తమ దప్పికను తీర్చుకుంటారు. అయితే చల ్లని మంచినీళ్లు అందించడం తన వ్యాపారాభివృద్ధికోసం మాత్రం కాదని అంటాడు సుధీర్. ఐదేళ్ల క్రితం తన తండ్రి మృతి చెందిన తర్వాత ఆయన స్మారకార్థం వేసవిలో చల్లని మంచినీళ్లందించే సేవా కార్యక్రమాన్ని చేపట్టానని తెలిపాడు. ప్రతిరోజు రాత్రిపగలు మొత్తం 20 క్యాన్‌ల మినరల్ వాటర్ ఖరీదు చేసి ఇందుకు ఉపయోగించడం జరుగుతున్నదని సుధీర్ తెలిపాడు. తన వ్యాపారం చేసుకుంటూనే ప్రజల కొరకు ఎంతో కొంత తన వంతు సాయపడుతున్న యువ పాన్‌షాప్ వ్యాపారి సుధీర్ అభినందనీయుడే కద.

# మొక్కల పెంపకంపై అవగాహన



గూడూరు, మే 23, ప్రభాతవార్త

మరో నెల రోజుల్లో చేపట్టనున్న తెలంగాణకు హరితహారం కార్యక్ర ్మంలో మొక్కలు నాటే కార్యక్ర మంలో ఉపయోగించాల్సిన మెళు కువల గురించి మంగళవారం పంచాయతి కార్యదర్శులు, ఇజిఎస్ సిబ్బందికి అవగాహన కలిగించారు. ఈమేరకు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శిం చడమే కాకుండా సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు, సలహాలు అందజేసారు. ఇందు కొరకు అటవీశాఖ నుండి అప్పరాజుపల్లి డిఆర్‌ఓ శ్రీనివాసన్, మచ్చర్ల ఎఫ్ఎస్‌ఓ వెంకటేశ్వర్లు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని మెళుకువలను వివరించారు. హరితహారం కార్యక్రమం మండలం లో విజయవంతంగా అమలు చేసేందుకు సమర్థవంతంగా నర్స రీల పెంపకం, సరైన రీతిలో మొక్కలు నాటించడం వంటి అంశాలపై పాటించాల్సిన నియమా లను, మెళుకువలను వివరించారు. నర్సరీల్లో మొక్కలు ఏపుగా ఎదగడానికి రసాయన ఎరువులతో పాటు సే ంద్రీయ ఎరువుగా జీవా మృతాన్ని విధిగా వినియోగించాలని సూచించారు. నిర్ధేశిత లెక్కల ప్రకారమే మొక్కలు నాటేందుకు పిట్ ్స తీయించాలని, మొక్కకు మొక్కకు మధ్య దూరాన్ని సాంకే తికంగా సూచించిన ప్రకారమే పాటించాలన్నారు. నాటే ప్రతి మొక్కకు తప్పనిసరిగా 60సెంమీ లోతు పిట్ తీయాలని, ఎవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కకు మొక్కకు మధ ్యదూరాన్ని 5 మీటర్లుగా ఉంచాలని సూచించారు. ఈ అవగా హన కార్యక్రమంలో ఎంపిడిఓ రోజారాణి, ఎంపిఓ చంద్రమోహన్, ఇజిఎస్ ఇసి బన్సిలాల్ కూడా పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన సిఐ



కేసముద్రం, మే 23, ప్రభాతవార్త

కేసముద్రం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న విత్తన దుకాణాలను మహబూబాబాద్ రూరల్ సిఐ రమేష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాకును, రిజష్టర్ల నిర్వహణ తీరును పరిశీలించారు. లైసెన్సుడు దుకాణాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అందించాలని, రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దుకాణాల నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. ఈ తనిఖీల్లో సిఐ వెంట కేసముద్రం ఎస్ఐ తిరుపతి పాల్గొన్నారు.

## బాధిత జర్నలిస్టుకు ఆర్థికసాయం

కేసముద్రం, మే 23, ప్రభాతవార్త



కేసముద్రం మండల కేం ద్రానికి చెందిన జర్నలిస్టు గాజుల రవికి స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థికసాయమందించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతూ చికిత్స పొందుతున్న రవికి మెడిసిన్ ఖర్చుల నిమిత్తం రూ.11వేల ఆర్థికసాయాన్ని లయన్స్‌క్లబ్ ప్రతినిధులు అందజేసారు. రవి దంపతుల పెళ్లిరోజు వేడుక సందర్భంగా వారిని కలిసిన క్లబ్ ప్రతినిధులు వారికి ఈ ఆర్థికసాయాన్ని అందజేసారు. ఈ కార ్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి లక్కాకుల సత ్యనారాయణ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.చంద్రశేఖర్, పూర్వ జడ్‌సిలు చిర్ర యాకాంతంగౌడ్, చందా గోపి, పూర్వ అధ్యక్షుడు కొత్త జగన్మోహన్‌రెడ్డి, సభ్యులు ప్రేమ్‌కుమార్, వీరేందర్‌రెడ్డి, కరుణాకర్, శ్రీహరి, శ్రీనివాస్, భాస్కర్, డాక్టర్ మోహన్, కిరణ్ పాల్గొన్నారు.

## జెపిఎస్‌ల పాలాభిషేకం



గూడూరు, మే 23, ప్రభాతవార్త

తమ సర్వీస్‌లు రెగ్యులర్ చేసే దిశగా సిఎం కార్యాచరణ ప్రకటించడం పట్ల మండలానికి చెందిన జూనియర్ పంచాయతి కార్యదర్శులు హర్షం వ ్యక్తం చేసారు. ఇందుకు కృతజ్ఞతగా సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు, దయాకర్‌రావుల ఫోటోలతో ఉన్న ప్లెక్సీకి పాలాభిషేకం చేసారు. ఈమేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం జెపిఎస్‌ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ పాలాభిషేక పర్వాన్ని కొనసాగించారు. ఈ సంబురాల్లో జూనియర్ పంచాయతి కార్యదర్శులకు తోడుగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు కూడా భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో జెపిఎస్‌ల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, రమేష్, మండలానికి చెందిన జెపిఎస్‌లు పాల్గొన్నారు.

## కళ్లకు గంతలతో విఓఎల నిరసన



గూడూరు, మే 23, ప్రభాతవార్త

తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలన్న డిమాండ్‌తో ఐకెపి విఓఎలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 37వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా గూడూరు మండలానికి చెందిన విఓఎలు కూడా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమీపంలో టెంట్ వేసుకొని బైఠాయిస్తూ సమ్మె కొనసాగిస్తున్నారు. పలు రూపాల్లో నిరసనలు తెలుపుతూ తమ డిమాండ్లను ప్రభుత్వ ధృష్టికి తీసుకువెళుతున్నారు. ఇందులో భాగంగా మంగళవారం సమ్మె శిబిరంలో విఓఎలు కొద్దిసేపు కళ్లకు గంతలు కట్టుకొని బైఠాయించి నిరసన తెలిపారు. తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ శిబిరంలో విఓఎల సంఘం మండలశాఖ ప్రతినిధులతో పాటు విఓఎలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా రెండవ రోజు జిల్లా స్థాయి క్రీడా పోటీలు



ఏటూర్‌నాగారం, మే 23, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ క్రీడా మైదానంలో జరుగుతున్న జిల్లా స్థాయి సీఎం కప్ 2023 క్రీడా పోటీలు రెండవ రోజు క్రీడా కారులు ఖో .. ఖో , కబడ్డి,, అథ్లెటిక్స్, రిజరింగ్ వివిధ క్రీడలను ఉత్సాహంగా ఆడారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా అ ధికారి పివిఆర్ చారి, మాట్లాడుతూ బాలికల ఖో .. ఖో విభాగంలో ప్రథమ బహుమతిని ఏటూర్‌నాగారం మండల జట్టు కైవశం చేసుకుందని,వాలిబాల్ ఫైనల్స్ నేడు జరుగుతాయని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు క్రమ శిక్షణతో క్రీడలు నిర్వహణ చేస్తున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, ఎంపిడిఓ కుమార్, తహసీల్దార్ లక్ష్మణ్, ఎ స్ఐ శ్రావణ్‌కుమార్, పంచాయతీ సెక్రటరీ అశోక్, సూరి శ్రీనివాసరెడ్డ, ఆదినారాయణ, శ్రీను, రాజ్యలక్ష్మి, లావణ్య, కుమార స్వామి, ఆశీలాల్, జనార్థన్, సంపత్, సు రేందర్ పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**రాయపర్తి, మే 23, ప్రభాతవార్త**

పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని తిరుమలాయపల్లి, గన్నారం, కేశవపురం, జింకురాంతండా, ఎర్రకుంటతండా, టికేతండా, గ్రామాల ఎంపిటిసిల పరిధిలోని కార్యకర్తల ఆత్మీయ సమ్మేళణంలో టిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి ఫోటోలు దిగారు. ముందుగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు సీఎం కేసిఆర్ సందేశాన్ని కార్యకర్తలకు చదివి వినిపించారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. సీఎం కేసిఆర్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని అన్నారు. పాత కొత్త అనే తేడా లేకుండా కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామి ఇచ్చారు. సీఎం కేసిఆర్ నేతృత్వంలోనే తెలంగాణ అభివృద్ధి చెందుతోందని, సమైఖ్య పానలలో నిరాదారణకు గురైన పల్లెలు నేడు అభివృద్ధిలు పరుగులు పెడుతున్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు 24 గంటల కరెంటు రైతుబందు ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, రైతుబీమా మహిళలకు వడ్డీలేని రుణాలు, కేసిఆర్ కిట్ వంటి పథకాలు దేశానికి దిక్సూచీలుగా మారాయని తెలిపారు. అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వనగ్‌గా నిలిచిందని ప్రశంసించారు. తెలంగాణ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అభివృద్ధి సంక్షేమాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకనే ప్రతిపక్షాల కుట్రలు చేస్తున్నారని అన్నారు. ప్రజల మనిషి సీఎం కేసిఆర్‌ను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. మరోవైపు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, రైతుబందు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్‌రావు, ఫ్యాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, కోలన్‌పల్లి ఫ్యాక్స్ చైర్మన్ జక్కుల వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ చెల్మోజు వెంకటచారి, ఎర్రబెల్లి ట్రస్ట్ కోఆర్డినేటర్ పంజా కల్పన, సర్పంచ్‌లు గజవెల్లి అనంతప్రసాద్, కుక్కల భాస్కర్, చిలుముల ఎల్లమ్మ, యాకయ్య, బికోజినాయక్, సుందర్‌నాయక్, ఎంపిటిసి శ్వేతసుభాష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అజాంజాహి మిల్లు కార్మికులకు అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుముల శ్రీనివాస్

**మామునూర్ ప్రభాతవార్త మే 23:**

అఖిల కార్మిక సంఘాల సమావేశం మంగళవారం నగరంలోని ఐ.ఎఫ్.టి.యు కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ సుప్రింకోర్టు కార్మికులకు మిల్లు స్థలంలోనే పట్టాలి ఇవ్వాలని తీర్పు ఇచ్చిందిని అన్నారు. దీనికి భిన్నంగా తూర్పు ఎమ్మెల్యే నన్న పునేని నరేందర్ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను మోసగించి వరంగల్ నగరానికి 30 కిలోమీటర్ల దూరంలో హన్మకొండ జల్లా మడిపల్లి శివారులో ప్లాట్లు ఇస్తున్నామని మ్యాపులు వేసి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ మోసాలను జిల్లా ప్రజలకు తెలియజేయుటకు భవిష్యత్తు కార్యాచరణ ఏర్పాటు చేసుకున్నామని వారు ప్రకటించారు. జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలతో పాటు విద్యార్థి యువజన మహిళ సంఘాలను ఇతర ప్రజా సంఘాలుగా కలుపుకొనిన భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నామని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, సిఐటియూ జిల్లా నాయకులు నాగపురి వెంకటేశ్వర్లు, ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు రమేష్, ఏఐసిటియు రాష్ట్ర నాయకులు నర్రా ప్రతాప్, బి.ఎం.ఎస్ జిల్లా నాయకులు మచ్చ రాజు, ఏ.ఐ.ఎ.ఎఫ్.యు జిల్లా నాయకులు కొండన్న, గద్దల శ్యామ్, గద్దల సంజీవ పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం సాగు రైతులకు ఎంతో లాభదాయకం

## రాబడి గురించి రైతులకు వివరించాలి... ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు, మే 23, ప్రభాతవార్త :**

ఆయిల్ ఫాం పంట సాగు ద్వారా వచ్చే రాబడి వివరాలను రైతులకు సంపూర్ణంగా వివరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ ఫాం సాగుపై ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత ్వం రైతుల అభివృద్ధికి విశేష కృషి చేస్తుందని అన్నారు. ఆయిల్ ఫాం సాగు రైతులకు ఎంతో లాభదాయకమని, రైతులు ప్రత్యామ్నాయ పంట కింద ఆయిల్ ఫాం సాగు చేయాలని ఆయన సూచించారు. ములుగు జిల్లాలో 2023-24 సంవత ్సరానికి గాను 4300 ఎకరాలలో ఆయిల్ ఫాం సాగు లక్ష్యంగా నిర్దేశించిందని తెలిపారు. గత ఏడాది మన జిల్లాకు కేటాయించిన 1950 మొక్కల లక్ష్యంలో 45 శాతం మేర మాత్రమే పూర్తి చేశామని, అప్పుడు వచ్చిన సమస్యలను దృష్టిలో ఉంచుకుని పకడ ్బందీ ప్రణాళికతో ఈ సంవత్సరం లక్ష్యాల సాధనకు కృషిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు, హార్టీకల్చర్ అధికారులు సంయుక్తంగా ఆయిల్ ఫాం సాగుపై కృషి చేయాలని, జిల్లాలో ఉన్న 3 క్లస్టర్ వారీగా నెల వారీ లక్ష్యాలు నిర్దేశించుకొని వాటి సాధనకు కృషిచేయాలని తెలిపారు. జిల్లాలో వచ్చే 3 నెలల్లో దాదాపు 2 వేల ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, దీని కోసం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఆయిల్ ఫాం సాగు లాభాలను, ప్రభుత్వం అందించే ప్రోత్సహకాలను వివరించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు పంట కోతల సమయంలో ఆయిల్ ఫాం సాగుపై సంపూర్ణ సమాచారంతో రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఆయిల్ ఫాం సాగుతో పాటు మొదటి మూడు సంవత్సరాల పాటు అంతర్ పంటల సాగు వల్ల రైతులు ఆదాయం పొందే అవకాశం ఉందని, దీనిని వ్యవసాయ విస్తరణ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయిల్ ఫాం సాగుకు అంతర్ పంటగా వరి మినహాయించి మొక్కజొన్న, అరటి, పసుపు, మిరప, పొద్దుతిరుగుడు, నువ్వులు, వేరుశనగ, పెసరు ,, మినుము, అలసంద, పూలు, కూరగాయల వంటి పంటలు సాగుచేయవచ్చనే అంశాన్ని రైతులకు స ్పష్టంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు పంపిణీ చేసేందుకు అవసరమైన ఆయిల్ ఫాం మొక్కలు సిద్ధంగా ఉన్నాయని, ఆసక్తి కలిగిన రైతులు డీడీ చెల్లించిన వెంటే డ్రిప్ పనులు, మొక్కల పంపిణీ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రైతులను గుర్తించి క్లస్టర్ పరిధిలో ఆయిల్ పాం సాగు అధికంగా జరిగేలా కృషి చేయాలని, వీటి వల్ల కలిగే లాభాలను స ్పష్టంగా వివరిస్తే అధిక సంఖ్యలో రైతులు ముందుకు వస్తారని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయిల్ ఫాం సాగువల్ల 4 వ సంత్సరాలు కాపాడుకుంటే 30 సంవత్సరాల పాటు మన కుటుంబానికి జీవనోపాధి కల్పిస్తూ ఆయిల్ ఫాం సాగుకు తోడ్పాటు ఇస్తుందని, కోతుల బెడద, ఇతర జంతువుల నుండి ఎలాంటి నష్టం ఉండదని తెలిపారు. ఆయిల్ ఫాం సాగు కోసం ఎకరానికి ప్రభుత్వం అందించే సబ్సిడీ, అంతర్ పంటలకు ప్రభుత్వం సహాయం, అంతర్ పంటల ద్వారా వచ్చే ఆదాయం, 4 వ సంత్సరం నుంచి వచ్చే ఆయిల్ ఫాం ఆదాయం వివరాలతో కూడిన కరపత్రాలను తయారు చేసి విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కెవన్ బయో సైన్సెస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ రూపొందించిన ఆయిల్ ఫాం సాగు వివరాల నమోదు డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బివి రమణ, జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్, హెచ్ఓ వేణుమాధవ్, ఏడీలు శ్రీధర్, శ్రీపాల్, ఏఓలు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. జిల్లాలో అందుతున్న వైద్యసేవలపై జిల్లా కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సమీకృత జిల్లా కలెక్టర్ వీడియో సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తోకలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ జిల్లాకు నూతనంగా మంజూరు చేసిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనాలు, బస్తీ, పల్లె దావఖానాలు, డయాగ్నస్టిక్ హబ్ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మంత్రి అధికారులను కోరారు. రాష్ట్ర వానయప్తంగా 3208పల్లె దావఖానాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, వీటిలో ఇప్పటికే 2995మైల్డ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లను నియమించామని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న 211పోస్టులను జిల్లాస్థాయిలో భర్తీ చేయాలని మంత్రి తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పీ కింద ఎంపిక చేసిన 1141 బీఏఎంఎస్ అభ్యర్థులకు ఆరునెలలపాటు బ్రిడ్జి కోర్సు శిక్షణ అందించాలని వీటిలో ఇప్పటివరకు 708మంది అభ్యర్థులకు శిక్షణ పూర్తి చేశామని, 201మంది అభ్యర్థులకు శిక్షణ ప్రక్రియ జరుగుతుందని, కంటి వెలుగు కార్యక్రమం చివర దశకు వచ్చినందున మిగిలిన అభ్యర్థులకుసైతం బ్రిడ్జి కోర్సు ప్రారంభించాలని మంత్రి తెలిపారు. కంటివెలుగు లక్ష్యాన్ని పూర్తి చేసుకున్న 737బృందాలలోని స్టాఫ్‌నర్సులు, ఏఎన్ఎంలు, వైద్యాధికారులను ఆస్పత్రులలో విధులకు పంపించాలని, డాటాఎంట్రీ ఆపరేటర్లు, ఆప్తాల్మాజిస్టులను మిగిలి ఉన్న కంటివెలుగు బృందాలకు అటాచ్‌చేసి మరింత విస్తృతంగా ప్రజలకు పరీక్షలు నిర్వహించాలని మంత్రి సూచించారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ మరో 15రోజులపాటు తీవ్రమైన ఎండలు ఉంటాయని, ఎండల కారణంగా వడదెబ్బ బారిన ప్రజలు పడకుండా అవసరమైన సూచనలు, సలహాలు అందచేయాలని, ఉపాధిహామీ కార్మికులు పనిచేసే సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. అలాగే కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీకోసం జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని, న్యూట్రిషన్ కిట్లు అందించే పరికరాల నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని, గర్భిణీ స్త్రీలు అధిక సమయం వేచి చూడకుండా త్వరగా కార్యక్రమాన్ని జరిగేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు, డాక్టర్ రవీందర్, ఉప వైద్యాధికారులు డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ భాస్కర్, పీఆర్, ఇరిగేషన్ ఈఈలు చంద్రశేఖర్, హుస్సేన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీ కార్యక్రమం లబ్దిదారులకు వరం

## జిల్లా పశువైద్యాధికారి డా.వెంకట్ నారాయణ

**వరంగల్ ప్రభాతవార్త మే 23:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతాష్మాత్మకంగా ప్రవేశపెట్టిన రెండవ విడుత గొర్రెల పంపిణి అభివృద్ధి పథకం గొల్ల కురుమ లబ్దిదారుల అవగాహన కార్యక్రమం మంగళవారం హన్మకొండ జిల్లా కార్యాలయంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిలుగా ప్రభుత్వ చీఫ్‌విఫ్ దాస్యం వినయ్‌బాస్కర్ విశిష్ట అతిదిగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ హన్మకొండ జిల్లా విలీన గ్రామాల్లో రెండవ విడుత గొర్రెల పంపిణీ కార్యక్రమం పారదర్శంకంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని యాదవ సోదరులు జీవనోపాదికోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. విలీన గ్రామాల గొర్రెల కాపరులందరికి ఈ పథకం అందేలా తగు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పంణీణీలో అక్రమాలకు తావులేకుండా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని గొర్రెల కాపరులకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నా వాటిని జిల్లా అధికారి కలెక్టర్ దృష్టికి తీసుకెల్లాలని సూచించారు. రైతులకు అవగాహన కార్యక్రమాలతో నూతన విధానాన్ని అందరికీ అర్థమయ్యేలా వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా.శ్రీనివాస్. డా.రవి కుమార్. డా.వెంకటేశ్వర్లు, పశు వైద్యాధికారులు డా.ప్రవీణ్ కుమార్, డా.ఊర్మిళ. దా.కరుణాకర్ రెడ్డి, డా.వినయ్, డా.క్రాంతి, వివిద గ్రామాల ప్రాథమిక గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు పశుసంవర్దక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

